ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 10, ఆగస్టు 2026 16 పేజీలు



# ఆదివాసీలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు



ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ.. కొండకోనల్లో జీవిస్తూ ప్రకృతి, అడవులు, వాగులు, వంకలను పరిరక్షిస్తూ తమ సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందిస్తున్న ఆదివాసీలకు ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఏజెన్సీ చట్టాల పరిరక్షణతో పాటు భూమి, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

వివరాలు లోపలి పేజీల్లో...

ఘనంగా ఆదివాసీ దినోత్సవం



# ఆదివాసీలది పోరాటాల చరిత్ర

## పేటలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణలో మంత్రి సీతక్క

ఆదివాసీలు చేసిన ప్రాణ త్యాగాలు ఎక్కువ కాని ఫలితాలు తక్కువ



2వ పేజీలో...

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 09, ప్రభాతవార్త: ఆదివాసీల చరిత్ర అంతా చెట్లు, పుట్ట, వానలు, వరదలతో చేసిన పోరాటాల చరిత్ర అని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

కొమరం భీమ్ జల్, జంగిల్, జమీన" పోరాటమే తెలంగాణ నినాదానికి మూలం

మంత్రి సీతక్క

ఇటీవల అధికారుల దాడుల్లో పట్టుబడిన రేషన్ బియ్యం(ఫైల్ ఫోటో)



# జిల్లాలో పెట్రేగిపోతున్న రేషన్ మాఫియా!

- మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీతో..
- విచ్చలవిడిగా..అక్రమ రేషన్ బియ్యం తోలకాలు
- బొలెరోలు, కార్ లతో తో మిల్లులకు తరలింపు
- కొందరు రేషన్ డీలర్లే మిల్లులు నిర్వహిస్తున్న వైనం
- రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అధికారుల అండదండలు ఉన్నాయంటూ ప్రగల్భాలు..
- పట్టుకోండి చూద్దాం అంటూ అధికారులకు సవాల్..



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త
పేద ప్రజలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సబ్సిడీపైఅందిస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించి కోట్లు కూడగడుతున్నారు. కొందరు అక్రమార్కులు. పేదల నోటి కాబియ్యాన్ని పందికొక్కుల్లా బొక్కుతూ తమ బొక్కసాలు నింపుకుంటున్నారు

2వ పేజీలో...

# క్వింటాకు రూ.600 బాదుడు!

ప్రభాతవార్త-గాంధీచౌక్, ఖమ్మం
సామాన్యుడి వంటింటిపై మరో ధరల బాంబు పడింది. నిత్యం వినియోగించే సన్నబియ్యం ధరలు అమాంతం పెరిగాయి. గత మూడు నెలల్లో కింటాకు సుమారు రూ.600 వరకు ధర పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం కిలో సన్నబియ్యం రూ.60 నుంచి రూ.70 వరకు, బస్తా రూ.6 వేల నుంచి రూ.6,500 వరకు పలుకుతోంది. దీంతో మధ్యతరగతి కుటుంబాల



2వ పేజీలో...

- సన్నబియ్యం.. సామాన్యుడికి షాక్!
- వర్షాలు ఆలస్యం.. మిల్లర్లకు వరం?
- నాట్లు తగ్గుతాయనే ప్రచారం.. ధరలకు రెక్కలు!
- పంట రాకముందే కొరత క!స్టాక్ ఉందా.. దాచారా?
- కిలో రూ.70.. మధ్యతరగతి విలవిల!
- కొరత పేరుతో ధరల నాటకం?
- పౌరసరఫరాల నిఘా ఏది?
- అన్నంపైనా వ్యాపారుల పెత్తనమా?

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ
సృజనాత్మకతతోముందుకు సాగుతున్న
వార్త 30వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక
శుభాకాంక్షలు
దమ్మపేట మండల ప్రజలు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

# ఆదివాసీలది పోరాటాల చరిత్ర

## మొదటి పేజీ తరువాయి..

పేర్కొన్నారు ఆదివారం జల్ జంగల్ జమీన్" నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు, ఆదివాసీ జాతి గర్వకారణం అమర వీరుడు కొమరం భీమ్ స్ఫూర్తిని చిరస్థాయిగా నిలబెట్టే ఉద్దేశంతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట రింగ్ సెంటర్లో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహాన్ని ఆమె ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కొమరం భీమ్ విగ్రహావిష్కరణ ప్రాముఖ్యతను తెలుసుకుని హైదరాబాద్‌లోని తన కార్యక్రమాలను పక్కనబెట్టి అశ్వారావుపేట విచ్చేసినట్లు తెలిపారు. కొమరం భీమ్ నినదించిన జల్, జంగిల్, జమీన్" పోరాటమే తెలంగాణ మలిదశ ఉద్యమ "నీళ్లు, నిధులు, నియామకాలు" నినాదానికి ప్రధాన మూలమని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మ, రాంజీ గోండ్, కొమరం భీమ్ హక్కులు, ఆత్మగౌరవం కోసమే ప్రాణాలర్పించారని.. ఆదివాసీలు చేసిన ప్రాణత్యాగాలు ఎక్కువైనా, వారికి దక్కిన



ఫలితాలు తక్కువని ఆవేదన వ్యక్తం చేశారు. షెడ్యూల్డ్ హక్కుల అమలు: అంబేద్కర్, నెహ్రూ రాజ్యాంగంలో 5వ, 6వ షెడ్యూల్స్ ద్వారా ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కల్పించినా, అధికారులకు సరిగ్గా అవగాహన లేకపోవడం వల్ల హక్కులు సరిగ్గా అమలు కావడం లేదని పేర్కొన్నారు. ద్వేషం లేని జాతి: ఆదివాసీలకు ఏ కులం, ఏ ప్రాంత ప్రజలతోనూ శత్రుత్వం లేదని, గిరిజనేతరుడైన అల్లూరి సీతారామరాజు సైతం మన్యం బిడ్డల హక్కుల కోసం గొప్పగా పోరాడారని గుర్తుచేశారు.

**ప్రభుత్వ సంక్షేమం ప్రజా పాలన:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పేదలు, అడవి బిడ్డలంటే ప్రత్యేక అభిమానమని చెబుతూ, అశ్వారావుపేట నియోజకవర్గానికి ఇప్పటివరకు రూ.1,200 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించామని వెల్లడించారు. నూటు బూటు వేసుకున్న వారికైనా, చదువురాని పేదవానికైనా ఒకే ఓటు హక్కు, సమాన గౌరవం ఉన్నాయని.. ఏజెన్సీ అధికారులు పేదలు వస్తే దూరం నెట్టకుండా ఆదరించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆరఅండ్‌బి నిధులతో అశ్వరావుపేటలో స్కిల్ డెవలప్‌మెంట్ భవనాన్ని శాంక్షన్ చేయిస్తామని, ఏజెన్సీ ప్రాంతాలకు ప్రజా ప్రభుత్వం అదనంగా ఇళ్లను కేటాయిస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ఆరుగురు ఆదివాసీ ఎమ్మెల్యేలు ఐక్యంగా ఉంటూ మంత్రులు పొంగులేటి, భట్టి విక్రమార్క, తుమ్మల, కొండా సురేఖలతో కలిసి పోడు భూములు, స్థానిక ఉద్యోగాల సాధనకు కృషి చేస్తున్నామని వివరించారు. సంస్కృతిని మరువొద్దు: ఐఏఎస్, ఎమ్మెల్యే, మంత్రి పదవులు వచ్చినా ఆదివాసీ భాష, వేషధారణ, గోత్రం మరువకూడదని, పరిణామాల వల్ల వరంగల్, ములుగు ప్రాంతాల్లో ఆదివాసీలు మాతృభాషను కోల్పోయారని తన అమ్మమ్మ మాటలను గుర్తుచేసుకున్నారు. నాయకులు, అధికారులు మారినా ఆదివాసీ జాతి నిరంతర ప్రవాహమని, భవిష్యత్తు తరాలకు ఇచ్చే అతిపెద్ద ఆస్తి మన భాష, సంస్కృతి, సాంప్రదాయాలు మాత్రమేనని పిలుపునిచ్చారు. కాగా, ఢిల్లీ తరహాలోనే అశ్వారావుపేటలో కూడా ఒక ప్రత్యేక 'ట్రైబల్ మ్యూజియం' ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అంకిత్, డిఆర్‌డిఒ విద్యా చందన, జెడ్పీ సిఇఒ నాగలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు, ఆదివాసీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో పేట్రేగిపోతున్న.. రేషన్ మాఫియా.!

## మొదటి పేజీ తరువాయి..

కొందరు పెద్దవాళ్ళు. ఈ దందాపై గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ గట్టి చర్యలు చేపడుతూ వచ్చినా మళ్ళీ జిల్లాలో పేద బియ్యం పక్కదారి పట్టిస్తూ అక్రమ సంపాదనకు తెర లేపారు కొందరు కంత్రి గాళ్లు. సబ్సిడీ బియ్యాన్ని కొందరు రేషన్ డీలర్ లు, ఇతర వ్యక్తుల నుండి తక్కువకు కొను గోలు చేసి మిల్లర్లు, బయ్యర్లకు లాభా లకు విక్రయించు కుంటూ ఇప్పుడు విదేశాలకు సైతం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగారు జిల్లాకు చెందిన కొందరు అక్రమార్కులు. అడపాదడపా అధికారులు తనిఖీలు జరిపి కేసులు నమోదు చేస్తున్నా ఇవేమి వీరి వ్యాపార సామ్రాజ్యానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నాయి. వీటిని అడ్డుకోవాల్సిన ఆయా శాఖల అధికారులు, సిబ్బంది రేషన్ బియ్యం మాఫియాకు పుష్కలంగా అండ దండలు అందిస్తున్నారనే ఆరోపణలుఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి.

**అక్రమ బియ్యం వ్యాపారంలో ఘనాపాటి**

కరోనా కి ముందు సాధారణ కూలీ జీవితం.. ఇప్పుడు అపర కుబేరుడు గా అవతారం ఎత్తాడు రేషన్ బియ్యం మాఫియాలో కీలకంగా ఎదిగిన ఓ వ్యక్తి. ఖమ్మం నగరంలో ఖానాపురం హవేలీ ప్రాంతానికి చెందిన సదరు వ్యక్తి ప్రస్తుతం రేషన్ మాఫియానే తన కను సన్నల్లో లో నడిపిస్తున్నట్లు తెలుస్తోంది.ఇతను అధికారులను కాకా పట్టడంలో మహాదిట్టగా..ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకే వంత పాడి తన అవసరాలకు రాజకీయ పార్టీలను అడ్డం పెట్టుకుని తాను పబ్బం గడుపుకుంటున్నట్లు తెలుస్తోంది. కరోనా కి ముందు అతి సాధారణ జీవితం గడిపిన సదరు వ్యక్తి తన మాటల గారడితో అధికారులను మచ్చిక చేసుకుని తన ఇద్దరి భార్యలకు రేషన్ షాప్ ఇప్పించుకోగలిగాడని,కరోనా అందరికీ శాపమ యితే ఇతనికి మాత్రం అది ఒక వరంగా మారిందని కరోనా కాలంలో ప్రభుత్వం ప్రజలకి కేంద్ర ప్రభుత్వం సాయంతో ఎప్పుడూ ఇచ్చే దాని కంటే మూడు రెట్లు అధికంగా ఇవ్వడం వలన తోటి డీలర్లను భయపెట్టి అతి తక్కువ ధరకి కొని గోడౌన్ లోని ఒక మాజీ అధికారి



సహాయంతో కనీసం షాపులకు రాకుండా నేరుగా గోడౌన్ నుంచే ఆయా మిల్లులకు విక్రయించి అతి తక్కువ సమయంలో కోట్లకు పడగలెత్తాడని బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.. అప్పుడు అతి సాధారణ డీలర్ స్థాయిలో ఉండి ఇప్పుడు చింతకాని మండలంలో ఒక మిల్లుకు యజమాని అయ్యాడని,అది కూడా చాలదు అన్నట్లు రఘునాధపాలెం మండలంలో ఇంకొక కొత్త మిల్లుకి మరొకరితో కలసి శ్రీకారం చుట్టాడని సమాచారం తెలుస్తోంది.సదరు రేషన్ డీలర్గా చెప్పుకునే రేషన్ మాఫియా కీలక సూత్రధారి ప్రభుత్వం నుంచి దిలీళ్ళ క్రింద వచ్చిన ధాన్యాన్ని రావడంతోనే అమ్ముకొని, ప్రత్యక్షంగా తను కనిపించకుండా ఒక బినామీ ద్వారా నగరంలోని ఆయా ప్రాంతాలలో బియ్యాన్ని సేకరించి చిన్నచిన్న మినీ వ్యానుల ద్వారా తన మిల్లుకు తరలించి అక్కడి నుంచి తను ప్రభుత్వం కి మిల్లింగ్ చేసి ఇవ్వవలసిన బియ్యంకి బదులు రేషన్ షాపుల ద్వారా తను సేకరించిన బియ్యాన్ని సంచులు మార్చి తన మిల్లు ద్వారా ప్రభుత్వంకి తరలిస్తున్నారని పక్కా సమాచారం తెలిసింది.డీలర్ల దగ్గర నుంచి 20 రూపాయలకు సేకరించి ప్రభుత్వానికి రఫరా చేయటం వలన ఒక్కో తిదిర ( 290 క్వింటాళ్లు) కి 5 లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడని సాటి అక్రమ రేషన్ బియ్యం వ్యాపారాలు గుసగుసలు లాడుతున్నారు.అలా ఒక్కొక్క సీజన్ కి 5 కోట్ల వరకు ఆర్జిస్తున్నట్లు తెలుస్తోంది. సదరు బినామీగా పెట్టుకున్న ఓ వ్యక్తి ఖమ్మం నగరంలోని చిన్నాచితక వ్యాపారం నుంచి కొనుగోలు చేసి ఇతడు నిర్వహిస్తున్న మిల్లుకు తరలిస్తున్నట్లు సమాచారం తెలుస్తుంది. అదేవిధంగా ఖమ్మం నగర శివాంతు దంసలాపురం ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఈ అక్రమ బియ్య వ్యాపారంలో మరో ఘనాపాటిగా పేరుగాంచాడు. అక్రమ రేషన్ బియ్యం రవాణా ఇతని" అభిలాషగా " తెలుస్తోంది ఇతరులు వ్యాపారం చేస్తుంటే.. వారి వాహనాలు దంపింగ్, లోడింగ్ ఎక్కడ సాగుతున్నాయో గుట్టు చప్పుడు కాకుండా కొందరు శాఖల అధికారులకు ఉప్పందించడం.. తాను మాత్రం సుద్ద పూసినని చెప్పుకోవడం పరిపాటిగా మారిందని చర్చ సాగుతోంది. ఖమ్మం నగరంలోని కొందరు మిల్లర్లు, ఇతర వ్యక్తుల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్నిసదరు మాఫియా డాన్ ప్రతిరోజు తనకున్న బొలెరో, ఇతర వాహనాల్లో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు విశ్వసనీయంగా సమాచారం తెలుస్తోంది. గతంలో ఇతడి పై జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లో 7 కు పై గా కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది. అక్రమ వ్యాపారానికి కొందరు రౌడీషీటర్లు చోటామోటా గల్లీ నాయకులు అన్నదండలు పుష్కలంగా అందిస్తున్నట్లు, పోలీస్ శాఖలో ను కొందరు కిందిస్థాయి సిబ్బంది ఈ రేషన్ దాన్లతో అంతగాగుతున్నట్లు సమాచారం తెలుస్తుంది.

**పీడీ యాక్టు భయపడని అక్రమార్కులు**

పేదల సబ్సిడీ బియ్యం పై కన్నేసి అక్రమ సంపాద నకు తెరలేపిన కొందరు రేషన్ అక్రమ వ్యాపారులపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ఆదేశించడంతో గతం లో ఖమ్మం కు చెందిన ఓ వ్యక్తి అక్రమంగా రేషన్ రవాణా చేస్తూ.. తనిఖీల్లో పట్టుబడినా పదేపదే ఇదే వ్యాపారం కొనసాగిస్తున్న ఖమ్మం నగరం శ్రీనివాస్ నగర్ కు చెందిన ఓ వ్యాపారిపై ఇటీవల ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అతనిపై పీడీయాక్ట్ నమోదుకు ఆదేశాలు జారీ చేయడంతో ఖమ్మం టూ టౌన్ పోలీసులు అతని అదుపులోకి తీసుకొని పీడీ యాక్ట్ నమోదు చేసి హైదరాబాద్ చంచల్ గూడా జైలుకు తరలించారు. అయినా సదరు వ్యక్తి నెల రోజుల్లోనే మళ్లీ బయటకు రావడం బినామీలతో వ్యాపారాలు సైతం సాగిస్తున్నాడని చర్చ సాగుతుంది. దీంతో అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం అడ్డుకట్ట పడుతుందని పోలీసులు ఆశించినా కొన్నేళ్లుగా అక్రమ వ్యాపారానికి అలవాటు పడిన కేటుగాళ్లు కేసులను కూడా లెక్కచేయకుండా కొనసాగించడంపై పోలీస్ శాఖ సైతం సీరియస్ గానే తీసుకున్నట్లు తెలుస్తుంది. మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేయడంతో జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం రవాణా అడ్డు అదుపు లేకుండా సాగుతోంది.

# కింటాకు రూ.600 బాదుడు!

## మొదటి పేజీ తరువాయి..

నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారం పడుతోంది.వర్షాల ఆలస్యాన్ని సాకుగా..ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పలు ప్రాంతా ల్లో వరి నాట్లు ఆలస్యమయ్యాయి. దీంతో వరి సాగు విస్తీర్ణం, దిగుబడి తగ్గే అవకాశాలున్నాయనే ప్రచారం మొదలైంది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు మిల్లర్లు, వ్యాపారులు భవిష్యత్తులో బియ్యం కొరత ఏర్పడుతుందనే అంచనాలతో ప్రస్తుత ధరలను పెంచుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్టాక్ ఉన్నా.. ధర పెంపుమార్కెట్లో బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నప్పటికీ భవిష్యత్తులో కొరత వస్తుందనే పేరుతో ధరలు పెంచుతున్నారా? అనే అనుమానాలు వినియోగదారుల్లో వ్యక్తమవుతున్నాయి. నిల్వలను దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారా అన్నదానిపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.రైతుకు ఎంత.. వినియోగదారుడికి ఎం?వరి పంట నుంచి మిల్లుకు.. అక్కడి నుంచి హోల్‌సేల్, రిటైల్ మార్కెట్‌కు చేరే క్రమంలో ధరలు ఏ స్థాయిలో పెరుగుతున్నాయో స్పష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. కింటాకు రూ.600 పెరిగిన భారం చివరకు ఎవరి ఖాతాలోకి వెళ్తుందన్నదే ప్రశ్నగా మారింది.నిఘా పెంచాలిసన్నబియ్యం నిల్వలు, మిల్లుల స్టాక్, హోల్‌సేల్, రిటైల్ ధరలపై పౌరసరఫరాల అధికారులు తనిఖీలు చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు. కృత్రిమ కొరత లేదా అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు తేలితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నిత్యం తినే అన్నంపైనే ధరల బాదుడు పడుతుండటంతో.. ప్రభుత్వం వెంటనే స్పందించాలని మధ్యతరగతి కుటుంబాలు కోరుతున్నాయి.

# కల్లూరు బస్టాండ్‌లో గుంతలను పూడ్చిన ఆర్టీసీ అధికారులు

**కృతజ్ఞతలు తెలిపిన పుర ప్రముఖులు ఆర్టీసీ ప్రయాణికులు**

**వార్త స్పందనతో కదిలిన ఆర్టీసీ అధికారులు**

**కల్లూరు, ఆగష్టు 09, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన వర్షాలకు కల్లూరు బస్టాండ్ లో గుంతలు ఏర్పడి బస్సులు లోపలికి రావడానికి ఇబ్బందికరంగా ఉండటంతో స్పందించిన ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ. సరిరామ్ ఆదేశానుసారం సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ సూచనతో ఆదివారం టిప్పర్లతో వెట్ మిక్సర్ తోలించి డోజర్ సాయంతో గుంతలను పూర్తి చదవని చేయడం జరిగింది. దీంతో కల్లూరు బస్టాండ్ లోకి బస్సుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉంది. ఇన్ గేటు అవుట్ గేటు వద్ద కూడా వెట్ మిక్సర్ పోసి చదును చేయడం వలన వాహనాలు లోపలికి రావడం బయటికి వెళ్లడం సులభతరం అయినది. దీంతో కల్లూరు ప్రజలు మరియు ప్రయాణికులు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 100 కిలోమీటర్ల అల్ట్రా మారథాన్ విజేత పిల్లి రాజుకు ఘన సన్మానం

**ఖమ్మంక్రైమ్, ప్రభాతవార్త**



పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తున్న తెలంగాణ పోలీస్ ఆర్మ్ రిజర్వ్ కానిస్టేబుల్ పిల్లి రాజుని వాక్ ఈట్ స్మైల్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏసీపీలో రమణమూర్తి పిల్లి రాజును ఘనంగా సన్మానించి అభినందించారు. పిల్లి రాజు 2009లో స్పోర్ట్స్ కోటా ద్వారా తెలంగాణ పోలీస్ శాఖలో చేరారు. ఖమ్మం కమిషనరేట్ ఆర్మ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహిస్తూ, పోలీస్ ఉద్యోగంతో పాటు క్రీడా రంగంలోనూ తన ప్రతిభను కొనసాగిస్తున్నారు. ఇటీవల 2026 జూలై 26న పుణే-బారామతి 100 రేలీ అల్ట్రా మారథాన్‌ను సుమారు 13 గంటల 53 నిమిషాల్లో పూర్తి చేసి, 14 గంటల కట్ ఆఫ్‌లో విజయవంతంగా ఫినిష్ చేశారు. అంతకుముందు 70 రేలీ కెజెఫ్ అల్ట్రా గోల్డ్ రన్ ను 9:39:16 గంటల్లో, 60 KM Bison అల్ట్రా మారాథోన్ ను 10:08:01 గంటల్లో పూర్తి చేశారు.పిల్లి రాజు 4 సార్లు ప్రొమ్స్ స్లాం ఫినిషర్ గా నిలిచారు. ఢిల్లీ హాఫ్ మారథాన్, టాటా స్టీల్ వరల్డ్ 25రే కోల్‌కతా, టాటా ముంబై మారథాన్, గిదిలీ వరల్డ్ 10రే బెంగళూరు వంటి ప్రముఖ ఈవెంట్లలో పాల్గొన్నారు. కృష్ణా నది క్రాస్ 1.5 రేలీలో 5 సార్లు పతకాలు సాధించారు.తెలంగాణ పోలీస్ క్రీడా పోటీల్లో వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొని, తన పోలీస్ సేవా కాలంలో 48 పతకాలు సాధించడం ఆయన క్రీడా ప్రతిభకు నిదర్శనం. వుషు, రెజ్లింగ్, జూడో తదితర క్రీడల్లోనూ పోటీ పడ్డారు.ఈ సందర్భంగా వాక్ ఈట్ స్మైల్ గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ, పిల్లి రాజు సాధించిన విజయాలు యువతకు, పోలీస్ సిబ్బందికి మరియు సాధారణ ప్రజలకు ఆరోగ్యం, ఫిట్‌నెస్, క్రమశిక్షణ పట్ల స్ఫూర్తినిస్తాయని అన్నారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన సండ్ర..

**పెనుబల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త**

పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్, మండాలపాడు గ్రామానికి చెందిన సింగిశాల.ప్రకాష్ ఇటీవల కాలంలో కడుపులో గడ్డ ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వచ్చిన ప్రకాష్ని పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరుతూ...



అదే గ్రామానికి చెందిన పింగిలి. కృష్ణ గుండె ఆపరేషన్ చేయించుకొని హైదరాబాద్ నుంచి ఇంటికి వచ్చిన పింగిలి కృష్ణని పరామర్శించి



త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మండల పరిధిలోని మండల పాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు దానేలను పరామర్శించారు అనంతరం మండల వార్డుకు చెందిన గడ్డం శ్రీరాములు సతీమణి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. . వీరితోపాటు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్, సర్పంచ్ గుగులోతు హైమావతి, వైస్ సర్పంచ్ యలమర్తి రాంబాబు, యలమర్తి శ్రీనివాసరావు, మరకాల చంటి మరకాల వెంకీ ఇమ్మడి వెంకటేశ్వరరావు, రొంటి రాము మండల పాడు సర్పంచ్ గాయం రఘుపతి మాగం రాఘవులు,తడికమళ్ళ జయరావు, తావు నాయక్, మరకాల రాంబాబు,



పరిగడుపు రాములు, వేముల బాబురావు, మరకల రమేష్, మరకాల మధు, సింగిశాల కాంతారావు, గ్రామస్తులు పాల్గొన్నారు......

# మణుగూరు ఏరియా దుర్గ ఓబీ కంపెనీ లో కార్మికుడి మృతి

## ఆసుపత్రికి తరలింపుపై అనుమానాలు!

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 09:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ 4 లోని దుర్గ ఓబీ వద్ద మధ్యప్రదేశ్‌కు చెందిన కార్మికుడు రంగు బహదూర్ పటేల్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానిక కార్మికుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది.

ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని సమీపంలోని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి గానీ, సింగరేణి ఏరియా ఆసుపత్రికి గానీ తీసుకెళ్లకుండా.. నేరుగా దూరంలో ఉన్న భద్రాచలం ఆసుపత్రికి తరలించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏదో విషయాన్ని దాచిపెట్టేందుకే యాజమాన్యం ఇలా వ్యవహరించిందని కార్మికులు ఆరోపిస్తున్నారు.

ఈ ఘటన ఎలా జరిగింది? అసలు ప్రమాదం ఎక్కడ సంభవించింది? బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించారా లేదా? అనే అంశాలపై కంపెనీ యాజమాన్యం వెంటనే నోరు విప్పాలని, వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఇలాంటి చర్యలు కార్మికుల్లో అభద్రతా భావాన్ని పెంచుతున్నాయని, ప్రమాదంలో ఉన్న నిజాలను తొక్కిపెట్టే ప్రయత్నాలను సహించేది లేదని కార్మికులు స్పష్టం చేశారు. జిల్లా అధికారులు, కార్మిక శాఖ, పోలీసులు తక్షణమే స్పందించి ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏరియా ఏఐటీ యూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ కోరారు.

# ఉప సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడిగా పైడిపల్లి జగన్

**తల్లాడ ఆగస్టు 9: ప్రభాతవార్త**



తల్లాడ మండల ఉప సర్పంచ్ ల సంగం మండల అధ్యక్షుడిగా రెడ్డిగూడెం ఉప సర్పంచ్ పైడిపల్లి జగన్మోహన్రావు ప్రధాన కార్యదర్శి గా మంగాపురం ఉప సర్పంచ్ గుజ్జర్లపూడి చింటూ ఉపాధ్యక్షుడిగా లక్ష్మీపురం ఉప సర్పంచ్ బండి బాలసౌరి సహాయ కార్యదర్శిగా కేశవపురం ఉప సర్పంచ్ సాదం రమేష్ లు ఎన్నికైనట్లు ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు శెట్టి శ్రీనివాసరావు వెల్లడించారు ఆదివారం స్థానిక అంబేద్కర్ భవనలో జరిగిన కార్యవర్గ సమావేశంలో 20 మందికి పైగా ఉప సర్పంచ్లు పాల్గొని కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆమోదింప చేశారు ఈ కార్యక్రమంలో కర్నాటి లక్ష్మారెడ్డి కొమ్మినేని వెంకటేశ్వర్లు మర్సకట్ల బాబురావు రుద్రాక్ష వెంకటాచారి మిట్టపల్లి శ్రీను పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానించారు

# పదిమంది జూదరులపై కేసు నమోదు

## ఏడు బైకులు తొమ్మిది సెల్ ఫోన్లు స్వాధీనం

**తల్లాడ ఆగస్టు 9 ప్రభాతవార్త**

తల్లాడలో శనివారం రాత్రి జూదం ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించి పది మందిపై కేసులు నమోదు చేసి వారి నుండి 8500 నగదు 9 సెల్ ఫోన్లు 7 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది వీరిలో ముగ్గురు పరారైనట్లు తెలిసింది ఏది ఏమైనా తల్లాడ లో జూదం మూడు పువ్వులు 60 కాయలుగా విరజిల్లుతుంది

# నిర్మల్ హృదయ్ విద్యాసంస్థల చైర్మన్ సాంబశివరెడ్డి మృతి

## పలువురు ప్రముఖుల నివాళి

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 9, ప్రభాత వార్త:**



నిర్మల్ హృదయ్ విద్యాసంస్థల చైర్మన్ సాంబశివరెడ్డి (80) మృతి చెందారు. ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీ సాయిబాబా గుడి సమీపంలో ఉన్న సాంబశివ రెడ్డి నివాసంలో ఆదివారం తెల్లవారుజామున గుండెపోటు రావడంతో ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన గుంటూరుజిల్లా కొల్లిపర మండలం వల్లభాపురం గ్రామానికి చెందిన సాంబశివ రెడ్డి ఎమ్మెస్సీ పూర్తి చేసి కొత్తగూడెం రామచంద్ర కాలేజిలో కొంతకాలం లెక్చరర్ గా పనిచేశారు. 1978 79 లో ఖమ్మంలోని ఎన్ ఎస్ టి రోడ్డులో నిర్మల్ ఉదయ్ స్కూల్ ను ప్రారంబించారు. ఆయనకు ఇద్దరు పిల్లలు సుధాకర్ రెడ్డి , రవిభరత రెడ్డి ఉన్నారు. సాంబశివరెడ్డి ఆకస్మిక మృతి చెందడంతో ఖమ్మంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. పలువురు ప్రముఖులు సాంబశివరెడ్డి నివాసానికి చేరుకొని ఘన నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన ప్రముఖులలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దాపరెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఎం జాతీయ నాయకులు మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు, రమేష్ , ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కాంతారావు, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య, హార్వెస్ట్ విద్యాసంస్థల అధినేత పి. రవి మారుత్, ఎస్ బి ఐ టి అధినేత గుండాల కృష్ణ, బేబీ మూన్ వీరన్న, శ్రీ కవిత విద్యాసంస్థల అధినేత పారుపల్లి ఉషా కిరణ్ , త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల అధినేత వై. వెంకటేశ్వర్లు, న్యూ విజన్ అధినేత ప్రసాద్, పలువురు ప్రముఖులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. సాంబశివరెడ్డి అంత్యక్రియలు బల్లేపల్లి లోని స్మశాన వాటికలో కన్నీటి నిరాజనాలతో ముగిశాయి.

# నేరాలు-దారుణాలు



## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..



**ఇల్లందుఅర్బన్, ఆగస్టు9, ప్రభాతవార్త:**

మండలంలోని లచ్చగూడెం గ్రామపంచాయతీ పరిధి కొమ్ముగూడెం గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమై కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. గ్రామానికి చెందిన పూణే నాగరాజు–నాగలక్ష్మి దంపతుల ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఇంట్లో ఉన్న టీవీ, కూలర్, ఫ్రిజ్, దుస్తులు, బియ్యం, పిల్లల పుస్తకాలు, ఇతర గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.లక్ష వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధిత కుటుంబం తెలిపింది. కష్టపడి సంపాదించిన సొమ్ముతో సమకూర్చుకున్న ఇంటి సామగ్రి కళ్లముందే కాలిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తమ కుటుంబ పరిస్థితిని ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, దాతలు మానవతా దృక్పథంతో పరిశీలించి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని నాగరాజు–నాగలక్ష్మి దంపతులు వేడుకుంటున్నారు.

## రేపల్లెవాడ వాగులో చిక్కుకున్న కారు.



**ఏన్కూరు,ఆగస్టు 09, ప్రభాత వార్త :**

వాగు వరదల్లో చిక్కుకొని ఓ కారు పెను ప్రమాదం నుండి బయటపడింది. ఈ సంఘటన మండల పరిధిలోని రేపల్లె వాడ..నాచారం గ్రామాల మధ్య ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి..తల్లాడ మండలం..అన్నా రు గూడెం గ్రామానికి చెందిన భక్తులు రేపల్లెవాడ..నాచారం గ్రామాల మధ్య వీరభద్రుని స్వామి గుట్టపై వెలిసిన శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి..శ్రీ పద్మావతి అమ్మవార్ల దేవాలయాలలో స్వామివార్లను దైవ దర్శనం చేసుకున్నారు. తిరిగి వస్తుండగా కారు మార్గ మధ్యం లోని రేపల్లెవాడ గ్రామ సమీపంలో ఉన్న రహదారి నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వ ద్ద..తెల్లవారు జామున కురిసిన వర్షానికి వరదనీటి ప్రవాహం పెరగడంతో వరద నీటిలో( వాగులో)కారు ఒక్కసారి గా ఆగిపోయింది. వరదలో చిక్కుకున్న కారు నుండి మహిళ ఒక్కసారి కిందకు దిగటంతో వరదల్లో కొట్టుకుపోతుం డగా ఆ మహిళలను వెంటనే స్థానికులు కాపాడారు. ట్రాక్టర్ సహాయంతో కారును బయటికి లాగారు. దీంతో పెను ప్ర మాదం తప్పినట్లు అయింది. కారులోని వ్యక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**పెనుబల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త**

విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అడివి మల్లెల గ్రామంలో ఆదివారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే అడవి మల్లెల గ్రామానికి చెందిన మూడు. వెంకటేశ్వరరావు కు చెందిన గేదెలను రోజులాగానే మేతకు తోలుకొని వెళ్తుండగా లంకాసాగర్ చెరువు సమీపంలో గల వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద గల ఎర్త్ పైపుల చుట్టూ గడ్డి ఉండటంతో గడ్డి మేసేందుకు గేదె మూతి పెట్టడంతో విద్యుత్ షాక్కు గురై పడిపోయిన గేద అక్కడకక్కడే మృతి చెందింది. సుమారు 80000 విలువైన పాలిచ్చే గేద మృతి చెందడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇట్టి విషయమై విద్యుత్ శాఖ అధికారులకు అధికారులకు, మండల పశువైద్య అధికారికి సమాచారం ఇచ్చి వీ ఎం బంజర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు వెంకటేశ్వరరావు తెలిపారు

# ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామ పంచాయతీలో సర్పంచ్ వర్స మంగమ్మ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వర్స మంగమ్మ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సమాజానికి ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార



వ్యవహారాలు, జీవన విధానం ఉన్నాయని, వాటిని భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కొమురం భీమ్ వంటి పోరాట యోధుల త్యాగాలను ఆదివాసీ సమాజం ఎప్పటికీ మరువకూడదని, వారి స్ఫూర్తితో హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టపరమైన రక్షణలపై ఆదివాసీ ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, ఉపాధి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మహిళలు, యువత ముందుకు వచ్చి గ్రామాభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. గ్రామంలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ప్రజల సహకారంతో ఉప్పుసాక గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఆదివాసీల ఐక్యత, హక్కుల పరిరక్షణ, సంస్కృతి-సంప్రదాయాల పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సుధాకర్, పాలకవర్గ సభ్యులు,ప్రజలు, నాయకులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

## కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలకు ఘన నివాళి

**భద్రాచలం, ప్రభాతవార్త:**

ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలని సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ పిలుపునిచ్చింది. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా భద్రాచలంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మాజీ ఎమ్మెల్యేలు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల స్థూపాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, సర్పంచ్ పూనెం కృష్ణ, ఆదివాసీ సంఘాల



నాయకులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ.. ఆదివాసీల భూమి, జీవనోపాధి, అటవీ హక్కుల పరిరక్షణ కోసం కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలు జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. వారి పోరాట స్ఫూర్తితో ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన ఐదో షెడ్యూల్, అటవీ హక్కుల చట్టం, పీసా చట్టం వంటి రక్షణలను బలహీనపరిచే విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తోందని విమర్శించారు. ఆదివాసీల భూములు, సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి పేరుతో వారి హక్కులను హరించే చర్యలను అడ్డుకునేందుకు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని కేవలం వేడుకగా కాకుండా రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పునరంకితమయ్యే రోజుగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, నాయకులు అనసూయ, జోగారావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు జీవన విధానంపై నలుమూలల చాటి చెప్పాలని పలువురు ఆదివాసీ నాయకులు అన్నారు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు దుమ్ముగూడెం మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు మండలంలోని వాడవాడల ఆదివాసి జండాలను ఎగురువేసి ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలతో నృత్యాలు చేశారు ఆదివాసి ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామం నుండి ములకపాడు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు పలువురు నాయకులు ఆదివాసి జండాలను ఎగురవేసి ప్రసంగించారు ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని భావితరాలకు ఆదివాసి సాంప్రదాయాల గొప్పతనాన్ని చాటి చెప్పాలని ఆదివాసి చట్టాలను హక్కులను అధికారులు ప్రభుత్వాలు అమలు చేయాలని పలువురు



ప్రసంగించారు ర్యాలీ అనంతరం ములకపాడు గ్రామం వద్ద ఉన్న క్రీడా మైదానం వద్ద భారీ బహిరంగ సభ జరిగింది ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పలు గ్రామాల్లో ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకున్నారు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఆటపాటలతో రేలా పాటలతో ఆనందోత్సాహాల నడుమ ఘనంగా



నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు కొమరం దామోదర్ రావు సోయం కామరాజు కుంజ శ్రీనివాసరావు సరియం కోటేశ్వరరావు తెల్లం సీతమ్మ తెల్లం హరికృష్ణ కారం పుల్లయ్య సరియం రాజమ్మ నాగమణి మట్ట వెంకటేశ్వరరావు శ్యామల రవివర్మ కల్లూరి ఆదినారాయణ ముర్రం వీరభద్రం రేసు ఆదినారాయణమూర్తి వివిధ ఆదివాసి సంఘ నాయకులు సర్పంచులు ప్రజాప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## కొమరం భీం ఆశయాలు కొనసాగిద్దాం

### విగ్రహ ఆవిష్కరణలో పొదెం వీరయ్య

**చర్ల,ఆగస్టు 9, ( ప్రభాతవార్త )**

ఆదివాసీ ముద్దుబిడ్డ కొమరం భీం ఆశయాలను కొనసాగించాలని ఆయన ఆశయ సాధనకు మనమంతా ఐఖ్యంగా ఉండి పోరాడాలని ఏఐసిసి సభ్యుడు మాజీ ఎంఎల్ ఏ అటవిశాఖ కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసి ప్రసంగించారు.ఏజన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజన చట్టాల అమలుకు మనం అందరం కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఆదివాసీల అస్తిత్వం కోసం కొమరం భీం అనేక పోరాటాలు చేసారని ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలని అన్నారు.విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఆదివాసీ




# గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

## 212 బెటాలియన్ సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన దినోత్సవం









**భద్రాచలం, ఆగస్టు 9(ప్రభాతవార్త):**

ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకుని కిస్తారం యాక్సిస్‌లోని పోటక్‌పల్లి 212 బెటాలియన్ సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ విజయ్‌కుమార్ వర్మ నాయకత్వంలో స్థానిక గిరిజన ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వ్యవసాయ పరికరాలు, పాఠశాల బ్యాగులు, స్టేషనరీ, దుప్పట్లు, చీరలు, క్రీడా పరికరాలు, వంట పాత్రలను పంపిణీ చేశారు. గిరిజన సమాజంతో సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడంతోపాటు పరస్పర గౌరవం, సహకార భావనను పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. సీఆర్పీఎఫ్ అధికారులు, సిబ్బంది గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. తమ పరిధిలో సాధ్యమైనంత సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. గిరిజనులను ప్రధాన స్రవంతిలోకి.. నక్సలైట్ కుట్రలకు గట్టి దెబ్బ కొట్టడంతోపాటు గిరిజనులను సమాజంలోని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడమే 212వ బెటాలియన్ లక్ష్యమని కమాండెంట్ విజయ్‌కుమార్ వర్మ తెలిపారు. బలహీన, నిరుపేద వర్గాల సంక్షేమానికి భవిష్యత్తులోనూ ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. సీఆర్పీఎఫ్ చేపట్టిన సేవా కార్యక్రమంపై స్థానిక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం గ్రామస్తులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ కమాండ్ ఆఫీసర్ (అడ్మినిస్ట్రేషన్) షమీముద్దీన్ షేక్, సెకండ్ కమాండ్ ఆఫీసర్ (ఆపరేషన్స్) దినేష్‌కుమార్, డిప్యూటీ కమాండెంట్ గౌరవ్ శర్మ, అసిస్టెంట్ కమాండెంట్ రాకేష్ లాంబా, ఇతర కింది స్థాయి అధికారులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దలు యువకులు మహిళలు ప్రజా ప్రతినిధులు ఉద్యోగ సంఘాల నాయకుల ఆద్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన వీదుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సాంప్రదావ వస్రద్రారణలో ఆదివాసీ మహిళలు వేసిన నృత్యాలు పలువురిని అలరించాయి.ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జైల్ భరో జయప్రదం చేయండి

## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి రామయ్య

ఖమ్మం అర్బన్ ఆగస్టు 9 (ప్రభాతవార్త )



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న జరుగు దేశ వ్యాప్త జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి జి రామయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో యూనియన్ నగర ఉపాధ్యక్షులు కిన్నెర నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జి. రామయ్య మాట్లాడుతూ... భారతదేశంలో ప్రధాన వర్గాలైన రైతులను కార్మికులను వ్యవసాయ కూలీలను కష్టాలపాలు చేసే నూతన వాణిజ్య ఒప్పందాలు చట్టాలు వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంటులో ఈ ప్రమాదకరమైన ఒప్పందాల చట్టాలపై చర్చ జరపకుండా కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. 10 కోట్ల మంది వ్యవసాయ కూలీలకు జీవనోపాధిని చూపుతున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేదల నుండి దూరం చేసే చట్టాన్ని తీసుకురావడం సరికాదని అన్నారు. ఇప్పటికే అప్పులపాలైన భారత రైతాంగాన్ని పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ దిగుమతులు ఉచితంగా చేస్తూ భారత ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు 18 ట్యాక్స్ విధించడం కోట్లాదిమంది రైతు కుటుంబాలకే భారత ఆహార ఆర్థిక వ్యవస్థలు పరాధీనం అవుతాయని వారు ఆరోపించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను నాలుగు లేబర్ కోడ్స్ రూపంలో హారించి వారి శ్రమ దోపిడిని పెంచేందుకు ఈ నూతన చట్టాలని అన్నారు. మోడీ ప్రభుత్వం ముందుగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న వందల రైతు వ్యవసాయ కూలీ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో ఆగస్టు 10న జైలు భరో నిర్వహిస్తున్నామని తెలిపారు. నాడు ఇంగ్లీష్ వలసవాదులపై తిరుగుబాటు చేసిన 1942 ఆగస్టు 9 క్విట్ ఇండియా స్ఫూర్తితో నేడు పోరాడాలని అన్నారు ఆగస్టు 10న జడ్పీ సెంటర్ నుండి టూ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీలో కార్మిక వర్గం పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు దున్న గురవయ్య, నగర నాయకులు బాబు, శ్రీను, సుధాకర్, నాగరాజు, యుగంధర్, సరస్వతి, సత్యవతి, లక్ష్మి, మోహన్, దేవ ,ధర్మయ్య, అనిల్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గిరిజనుల దశాబ్దాల కలలను సాకారం చేసింది కేసీఆర్

## మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం అర్బన్ ఆగస్టు 9 (ప్రభాతవార్త )



ఆదివాసీ గిరిజనుల దశాబ్దాల కలలను, ఆకాంక్షలను సాకారం చేసిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. ఆదివాసీ గిరిజనుల దశాబ్దాల డిమాండ్లను నెరవేర్చేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. స్వయంపాలన, రిజర్వేషన్ల పెంపు, పోడు భూములకు పట్టాల పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేసి గిరిజనుల హక్కులను పరిరక్షించామని తెలిపారు."విధ్వంసపు దారుల నుంచి వికసిత తోవలకు.. మోడువారిన బతుకుల్లో మోదుగుపూల పరిమళాలు" అనే విధంగా ఆదివాసీ గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందని పేర్కొన్నారు. "మా నాటే మా రాజ్.. మా తండాలో మా రాజ్యం" అనే ప్రజాస్వామిక ఆకాంక్షను సాకారం చేస్తూ అనేక గూడేలు, తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు. అటవీ భూములపై గిరిజనులకు హక్కులు కల్పిస్తూ హక్కు పత్రాలను అందజేశామని పేర్కొన్నారు. ఆదివాసీ గిరిజనులు ఆత్మగౌరవంతో జీవించేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో గిరిజనుల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు 10 శాతం రిజర్వేషన్లను అమలు చేసి తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గిరిజనుల కోసం సబ్‌ప్లాన్‌ను పటిష్టంగా అమలు చేశామని, గిరిజన సహకార సంస్థ ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించామని తెలిపారు. అటవీ ఉత్పత్తులకు "గిర్త్రిబ్రాండ్‌ను ప్రోత్సహిస్తూ వాటి విక్రయాలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించి గిరిజనుల ఆర్థికాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం తోడ్పాటు అందించిందని పేర్కొన్నారు. ఆదివాసీ గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, స్వయంపాలన, ఆర్థికాభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం చేసిన కృషి చిరస్మరణీయమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు.

# అభిమానం అంటే సేవే!



## మహేష్‌బాబు పుట్టినరోజున అభిమానుల సేవా సంబరాలు

ఖమ్మం టౌన్ ,ప్రభాతవార్త:

సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా మహేష్‌బాబు అభిమాన సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్‌బాబు నేతృత్వంలో పేదలు, నిరాశ్రయులకు అన్నదానం, ఖమ్మం ప్రభుత్వ ప్రధానాసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా పాల్గొని భోజనం చేశారు. ప్రభుత్వాసుపత్రి ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సంబరాలకే పరిమితం కాకుండా.. ఆపదలో అండగా నిలవడమే నిజమైన అభిమానం ఈ సందర్భంగా దేవభక్తుని కిషోర్‌బాబు మాట్లాడుతూ.. అభిమానం అంటే కేవలం కేక్‌లు, బాణసంచా, సంబరాలకే పరిమితం కాకుండా ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన అభిమానమన్నారు. మహేష్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కార్యక్రమాల్లో జిల్లా గౌరవాధ్యక్షుడు తోట రంగారావు, నగర అధ్యక్షుడు మునగాల బాలు, జిల్లా కన్వీనర్ బాణాల లక్ష్మణ్, నగర కన్వీనర్ పులిపాటి సంపత్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు చింతమల్ల గురుమూర్తి, నల్లబెల్లి గౌతమ్, సుధాకర్, ఏనుగు మహేష్, బుర్రి మోహన్‌రావు, వివిధ మండలాల అభిమాన సంఘాల అధ్యక్షులు పెరుమాళ్లపల్లి వీరబాబు, వద్దూరి భార్గవ్, మర్రి శివ, దుంపటి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




## సాంబశివ రెడ్డి మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ సంతాపం..

ఖమ్మం అర్బన్, ఆగస్టు 9 (ప్రభాతవార్త



)ఖమ్మం నగరం లోని నిర్మల హృదయ్ స్కూల్ అధినేత వంగా సాంబశివ రెడ్డి గుండెపోటుతో అకాల మరణం చెందడం చాలా బాధాకరమణి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారితో అనుబంధం చాలా కాలంగా ఉందని వారి సేవలు మరువలేనివని వారి కుటుంబానికి తీరనిలోటని తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. సాంబశివ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు.

## ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం జోలుకొస్తే సహించేది లేదు



దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం లో వివిధ గ్రామాల్లో ప్రపంచ ఆదివాసి దినోత్సవం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది మారాయిగూడెం గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ సభ్యుడు సున్నం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సభలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం జోలికొస్తే సహించేది లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక చేశారు అదేవిధంగా ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో అన్ని హక్కులు ఆదివాసీలకే చెందాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు జీవో నెంబర్ 3ను కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా పునరుద్ధరణ చేయాలని ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులన్నీ ఆదివాసీలతోనే నింపాలని స్పెషల్ డిఎస్సి ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పంచ ఆదివాసి దినోత్సవాన్ని ఈనెల 12వ తేదీ వరకు గ్రామాలలో పెద్ద ఎత్తున నిర్వహించుకోవాలని ఆదివాసీలకు ఆయన పిలుపునిచ్చారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసి సోదరీ సోదరీమణులకు శ్రేయోభిలాషులకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఆదివాసీలు గత అనేక సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూములకు 2006 అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పూజారి కారం కొమరయ్య తోడం రాముడు సోందే ఎర్రయ్య సోందే చిన్నమ్మి, కారం పిచ్చమ్మ రామమ్మ గ్రామ తలారి సోందే ముదిరాజ్ జగదీష్ వెంకటేశ్వర్లు సొంది వీరస్వామి అపక చిన్నా రంగయ్య మచ్చా వీరయ్య ధర్మయ్య కల్లూరి భద్రయ్య రాకేష్ గణేష్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ గృహాలు మంజూరు చేయాలి

నడిగూడెం, ఆగస్టు 9, ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని బీజేపీ నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్ అన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు, కూలీలు, వృద్ధులు, నిరాశ్రయులు ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారని అలాంటి అర్హులకు పథకం అందకపోతే ఇబ్బందులు పడతారని అన్నారు. పేదల సొంతింటి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, అర్హులైన పేదల తరఫున బిజెపి ప్రజా ఉద్యమానికి సిద్ధంగా ఉంటుందని యాదవ్ తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

## ఆదివాసీ హక్కుల పరిరక్షణకు గ్రామసభలే కీలకం

## 1/70 , 5వ షెడ్యూల్ చట్టాలను 70

## పకడ్బందీగా అమలు చేయాలి



**ములకలపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ములకలపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు చేపట్టి, అనంతరం జగన్నాథపురం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ డప్పులు, సంప్రదాయ నృత్యాలతో ర్యాలీ కొనసాగడంతో మండల కేంద్రం మార్మోగింది. ఆకుపచ్చ జెండాలతో సుమారు 1,500 మంది ఆదివాసీలు తరలిరావడంతో మండల కేంద్రం పచ్చని వాతావరణాన్ని తలపించింది. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన సభలో ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ అధికార ప్రతినిధి సోయం కన్నరాజు, తెలంగాణ ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది ఊకె రవి, ఏఐవైఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి గరికె శ్రీనివాసరావు మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం, 5వ షెడ్యూల్‌ను పకడ్బందీగా అమలు చేయించుకోవడంలో ఆదివాసీ సర్పంచులు, గ్రామసభలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల భూములు, హక్కులు, అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడాలని కోరారు. ములకలపల్లి ఏజెన్సీలో ఆదివాసీల జనాభా క్రమంగా తగ్గుతూ, గిరిజనేతరుల వలసలు పెరుగుతున్నాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు తెలియకుండా గ్రామసభల్లో తీర్మానాలు చేయడం, సర్పంచ్‌లపై ఒత్తిడి తెచ్చి భూములు, రోడ్లకు అనుమతులు పొందే ప్రయత్నాలను అడ్డుకోవాలని అన్నారు. 1/70 చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నాలను సమష్టిగా ఎదుర్కోవాలని, ఏజెన్సీ చట్టాల పరిరక్షణ కోసం న్యాయపోరాటాన్ని కొనసాగించాలని తెలిపారు. కొమరం భీమ్ వంటి ఆదివాసీ పోరాటయోధుల స్ఫూర్తితో హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ హక్కుల కోసం ఉద్యమిస్తున్న పలువురు ఉద్యమకారులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచులు కొరస చంద్రకళ, మడకం రవి, సోడే కళ్యాణ్, కొర్స ఆదిలక్ష్మి, తానం పద్మ, కారం చంద్రకళ, కుంజా వినోద్, వాడే రాములుతో పాటు ఆదివాసీ నాయకులు కొండ్రు సుందర్‌రావు, కారం సుధీర్, మడకం చిరుమప్ప, పాయం నరసింహారావు, మడివి రాంబాబు, మడకం శ్రీను, కీసరి శ్రీనివాస్, సోడే శ్రీను, తాటి రవి, తాటి ప్రవీణ్, వాడే నరసింహారావు, బైట రాజేష్, బైటి రాము, గడ్డం ఉదయ్, ఊరబెద్ది వెంకన్న, వాడే నాగరాజు, కుంజా రాంబాబు, సున్నం సుధాకర్, ముత్యాలరావు, రాజారావు, ఎడమ రమేష్, మడకం సురేష్, ఇరపా రవి, కోడిమె వంశీ, వెల్కమ్ వెంకటేష్, మాట్లా నాగమణి, దుబ్బ భాస్కర్, సోడే శ్రీను, పోడియం శ్రీను పాల్గొన్నారు.

# సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు

## ఘనంగా నిర్వహించిన అభిమానులు.

## కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.



**పాల్వంచ,ఆగస్టు 9,ప్రభాత వార్త:** సినీ నటుడు సూపర్ స్టార్ మహేష్ బాబు 51వ జన్మదిన వేడుకలను పాల్వంచలో కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉదయం కొత్తగూడెంలోని పూర్ణ థియేటర్‌లో ప్రదర్శించిన మహేష్ బాబు బర్త్‌డే స్పెషల్ షో ఖిదూకుడుఖి చిత్రాన్ని వీక్షించేందుకు పాల్వంచ నుంచి వందలాది మంది అభిమానులు తరలివెళ్లారు. అనంతరం పాల్వంచ 43వ డివిజన్‌లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు.తదుపరి పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ వైద్యురాలు డాక్టర్ రమ్యతో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్,పండ్లు పంపిణీ చేయడంతో పాటు వారి సహాయకులు,పేదలు, ఆసుపత్రి సిబ్బందికి భోజనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణ మహేష్ సేన జిల్లా అధ్యక్షుడు కనగాల రాంబాబు,ఉపాధ్యక్షుడు రాపాక కాంతరాజు,పాల్వంచ కృష్ణ మహేష్ సేన బాధ్యులు మసూద్,కాంపాటి ప్రసాద్,వీరభద్రం,కాంపాటి మహేష్, నాగరాజు,అష్షు,సారయ్య,సురేష్, రాజు, నవీన్, సాయి, ఈశ్వర్, రాజేష్, రఫి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

## చుంచుపల్లి తండాలో ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకలు



**చుంచుపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** నంగారాభేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చుంచుపల్లి తండాలో 32వ ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ చేపట్టి గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్ నాయక్ హాజరయ్యారు. గిరిజనులు దేశ మూలవాసులని, వారి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలని ఎమ్మెల్యే అన్నారు. గిరిజనుల కోసం కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో చరిత్ర ఉందని మేయర్ పేర్కొన్నారు. ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది రమేష్ నాయక్ బాణోత్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో జీవో 3ను పునరుద్ధరించి, 100 శాతం ఉద్యోగాలను స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 1/70, పీసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, గోర్‌బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు. డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎల్హెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్య మంగీలాల్ నాయక్, నాయకులు గూగులోతు మోహన్ నాయక్, గూగులోతు రాందాస్ నాయక్, బానోత్ నరేష్ నాయక్, సర్పంచ్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరి వెంకటేశ్వరావును కలిసిన రుద్రంపూర్ ఉద్యమకారులు

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**



భద్రాచలం టెస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారులు తాళ్లూరి వెంకటేశ్వర రావును తెలంగాణ(రుద్రంపూర్) ఉద్యమకారులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తాళ్లూరి వెంకటేశ్వరరావు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో వారి పాత్రను స్మరించుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని చర్చించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ(రుద్రంపూర్) ఉద్యమ కారులు గూడెల్లి యాకయ్య, బావు. సతీష్ యాదవ్, కలకోటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తనవంతు కృషి చేసిన తాళ్లూరి వెంకటేశ్వరావు గారి సేవలను ఉద్యమకారులు కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యలపై కూడా ఈ సందర్భంగా చర్చ జరిగింది.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# బోనాల పండుగ సందర్భంగా ఆగస్టు 10న ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం, ఆగస్టు 10న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని బోనాల పండుగ సెలవు సందర్భంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్నందున జిల్లా అధికారులు అందుబాటులో ఉండరని, ఈ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించేందుకు ఆగస్టు 10న ఐడీఓసీ కార్యాలయానికి రావద్దని ఆయన సూచించారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పాత సూరారం కోయ గుంపు

**పాల్వంచ,ఆగస్టు 09,ప్రభాత వార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని పాత సూరారం కోయ గుంపులో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు గిరిజనుల ఐక్యత,హక్కుల సాధనపై నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో సంప్రదాయ పూజలు నిర్వహించి,ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద పటేల్ మెస్సు రాములు,పూజారి కొరస వీరభద్రం,దొర మెస్సు రాము, తోలం బాబూరావు,పోడియం వీరస్వామి,పోడియం సత్యం,మెస్సు సహదేవుడు,తోలం కృష్ణ,కొరస బండ వెంకన్న పాల్గొన్నారు. అదేవిధంగా మహిళలు,యువకులు పెద్ద ఎత్తున హాజరై ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం ఆదివాసీ ఐక్యతను చాటుతూ ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# బోనమెత్తిన శ్రీనగర్

## దద్దరిల్లిన జాతీయరహదారి....

## మహిళల ఆటా పాటా, స్టెప్పులతో హోరు...



**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ఆషాఢమాస సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. లక్ష్మీ దేవిపల్లి లోని శ్రీనగర్ కాలనీ నుండి మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు ఎత్తుకొని శేషగిరినగర్ లోని డప్పు వాయిద్యాల నడుమ మడేలయ్య దేవాలయంలో బోనాలను సమర్పించారు. మహిళలు అట పాటలకు నృత్యాలు చేస్తూ సంబరంగా బోనాల పండుగను నిర్వహించి, అనంతరం పట్టణంలోని ఏ పవర్ హౌస్ బస్తీలో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, రజక సంఘం గౌరవ అధ్యక్షులు నేరెళ్ల రమేష్, కొత్తగూడెం టౌన్ అధ్యక్షులు సుంకరి అజిత్, కార్యదర్శి దురిశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో సంక్షోభంలో సాగు

**బోనకల్, ప్రభాతవార్త :**

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని జన చైతన్య యాత్రలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ విమర్శించారు. రైతులు, కార్మికులను కార్పోరేట్ పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం విధానాలు రూపొందిస్తోందని ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ సమితి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర ఆదివారం మండలంలోని మోటమర్రి, రాయన్నపేట, కలకోట, బ్రాహ్మణపల్లి, రావల్లి గ్రామాల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పర్యటించిన సందర్భంలో దండి సురేష్ మాట్లాడుతూ రైతులపై భారాలు మోపే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు చారిత్రాత్మక పోరాటం చేశారని గుర్తు చేశారు. రైతుల ఉద్యమానికి తలొగ్గి ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన వాటి సారాంశాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. అలాగే వందేళ్ల సుదీర్ఘ కార్మిక పోరాటాలు, త్యాగాల ఫలితంగా కార్మికవర్గం సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ






చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను హరించారని మండిపడ్డారు. కొత్త లేబర్ కోడ్లతో ఉద్యోగ భద్రత, యూనియన్ హక్కులు, కార్మిక సంక్షేమానికి తీవ్ర విఘాతం కలుగుతుందని పేర్కొన్నారు. దేశంలోని పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం( ఎంఎన్ఆర్ఈ జీఏస్) ను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని తీసుకొస్తోందని విమర్శించారు. గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలను కుదించే చర్యలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేవారు. రైతులు, కార్మికులు, కూలీలు, పేదల సమస్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చైతన్యం కల్పించడమే జన చైతన్య యాత్ర లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను ఐక్యం చేసి పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ముందుగా రాయన్నపేట తూము ప్రకాశరావు భవన్లోని ప్రకాశరావు కాంస్య విగ్రహానికి, కలకోటలోని ప్రకాశరావు స్మారక స్థూపానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోటమర్రి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో సిపిఎం నాయకులు బంధం శ్రీనివాసరావు తెల్లాకుల శ్రీనివాసరావు లు ప్రజా చైతన్య యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, సింగు నరసింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మీ, ఏనుగు గాంధీ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, బత్తినేని నీరజ, బుర్రి నాగేశ్వరావు, ఏలూరి పూర్ణచంద్రరావు, గుడిద కృష్ణ, ఏనుగు కృష్ణయ్య, రైతు సంఘం నాయకులు పారుపల్లి నరసింహారావు, కొంగర భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.




## ఆదివాసీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే సాధ్యం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ ఆదివాసి జెండాను ఆవిష్కరించారు ఆదివాసిల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే సాధ్యమని గుర్తు చేశారు ఆదివాసి హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన కృషిని ఆయన గుర్తు చేశారు 1/70 యాక్ట్ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఇందిరా గాంధీ ఈ చట్టాన్ని తీసుకువచ్చి ఆదివాసుల భూములను వారి హక్కులను రక్షించారని అన్నారు పంచాయతీ రాజ్ విస్తరణ చట్టం పెస 1996 గ్రామ స్థాయిలో ఆదివాసులకు స్వపరిపాలన అధికారాలు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు అటవీ హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ 2006 అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసులకు భూమి నివాస హక్కులను కల్పించిన చారిత్రాత్మక చట్టం గా నిలిచిందని అన్నారు గిరిజన సబ్ ప్లాన్ ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించే విధానాన్ని తీసుకొచ్చిందనీ ఇందిరా ఆవాస్ యోజన ఉపాధి హామీ పథకం ఆదివాసి కుటుంబాలకు ఇళ్లు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించాయి అన్నారు ఆదివాసీలకు పోడు భూములకు పట్టాలు పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇల్లు సబ్సిడీ రుణాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందని హరికృష్ణ అన్నారు ఆదివాసి హక్కులను కాపాడడంలో వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందనీ ఆదివాసుల అభివృద్ధి కాంగ్రెస్ నాయకత్వంలోనే సాధ్యమని తెల్లం హరికృష్ణ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదివాసులతో ఉన్న సత్సంబంధాలను కూడా ఆయన వివరించారు అనంతరం మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిలకా వెంకటరమణారెడ్డి జిల్లా కార్యదర్శులు లంకా శ్రీనివాసరావు శీరపు అప్పల రెడ్డి మాజీ జెడ్పిటిసి అన్నెం సత్యాలు జిల్లా మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ కను బుద్దిదేవ సీనియర్ నాయకులు దర్శి సాంబశివరావు మట్టా శివాజీ కుంజా శ్రీనివాసరావు పూజారి సూర్యచందరరావు గడ్డం బాలాజీ కుర్సం మారయ్య సంగీతరావు సర్పంచ్ పోడియం సుబ్బారావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ది ప్రవీణ్ కోడి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల అభివృద్ధికి సమష్టి కృషి

### ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త:**

గిరిజనులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో చేరేలా అధికారులు చర్యలు చేపట్టాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ అన్నారు. ఖమ్మం గిరిజన భవన్లో ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఫిరంగి ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన తెగల మధ్య సమన్వయంతో వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గిరిజన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. గిరిజన విద్యార్థులు చదువులో రాణించాలని



సూచించారు. గిరిజన పండుగలు, అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏజెన్సీ హక్కుల పరిరక్షణకు ప్రణాళిగిళీగిగినీ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వీరునాయక్ ఏజెన్సీ ప్రాంతాల హక్కులు, గిరిజనుల అభివృద్ధికి అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని కోరారు. అన్ని గిరిజన తెగలను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు భూక్య వీరభద్రం, కిషన్ నాయక్, వీరన్న, బస్కినాయక్, తి.తీళీళీ జిల్లా అధ్యక్షుడు రామ్మూర్తి నాయక్, గిళీగిగినీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మంగ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బద్రు నాయక్, శ్రీనివాస్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు చిన్న అరుణాచల క్షేత్రం చేయూత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని నరసాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్రం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్ర ఆధ్వర్యంలో గడ్డోరుగట్టు గ్రామంలోనున్న 30 మంది ఆదివాసీ మహిళలకు చీరలు 25 మంది చిన్నారులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం శివనాగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా శివ నాగ స్వామి మాట్లాడుతూ ఆదివాసీ సమాజం మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు ఆదివాసీ కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు ఆదివాసీ కుటుంబాల్లో చిరునవ్వులు చిందించడమే



లక్ష్యంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామనీ ముఖ్యంగా చిన్నారుల చేతుల్లో పుస్తకాలు పెట్టడం ద్వారా వారి భవిష్యత్తుకు వెలుగునిచ్చే ప్రయత్నం చేస్తున్నాం అని శివనాగ స్వామి తెలిపారు ఆదివాసీ సోదరీమణులకు చీరలు చిన్నారులకు పుస్తకాలు అందజేయడంతో గ్రామంలో సంతోషకర వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమం లో కనుబుద్ది దేవా దామేర్ల మాధవి రమాదేవి రూపా రెండడ్ల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల జేఏసీ నూతన వేదిక ఆవిర్భావం

**భద్రాచలం, ప్రభాతవార్త:**

సామాజిక న్యాయం, సమాన హక్కులు, రాజ్యాధికార సాధన లక్ష్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ఐక్య వేదికగా బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్ రాజ్యాధికార సాధన జేఏసీ నూతన వేదిక భద్రాచలంలో ఆవిర్భవించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన ముఖ్య నాయకులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయా వర్గాల సమస్యలు, సామాజిక అసమానతలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం అధ్యక్షుడు బొలిశెట్టి రంగారావు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు వివక్షకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వర్గాలకు చెందిన ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు వారి సమస్యలను బలంగా వినిపించే నాయకత్వం అవసరమన్నారు. సమస్యల



పరిష్కారానికి అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. అగ్రవర్ణ ఆధిపత్యానికి కొమ్ముకాయకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు తమ హక్కుల సాధన కోసం సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఐక్యతతోనే తమ సమస్యలను తామే పరిష్కరించుకునే స్థాయికి ఎదగగలమన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ కోసం జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నాయకులు, పాల్గొన్నారు.

# శిరస్సుపై బోనం..

**అమ్మవారి ఆశీస్సులతో ఇల్లందు ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు..**

**శివశక్తులతో కలిసి మేళతాళాల నడుమ శివతాండవం..**

**నిర్వాసిత కాలనీ నుంచి పెద్దమ్మ గుడి చెరువు కట్ట వరకు ఘనంగా బోనం ఊరేగింపు..**

# భక్తి పారవశ్యంలో దండు సారయ్య (సారిక చౌదరి)







ఇల్లందు, ప్రభాతవార్త:
అమ్మవారిపై అపారమైన భక్తి.. ప్రజలపై అంతులేని మమకారం.. ప్రజల క్షేమమే పరమావధిగా భావిస్తూ ఇల్లందు పట్టణంలోని 13వ, వార్డు కౌన్సిలర్ దండు సారయ్య అలియాస్ సారిక చౌదరి శిరస్సు పై అమ్మవారి బోనం ఎత్తుకున్నారు. పట్టణ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ నిర్వాసిత కాలనీలోని తన నివాసం నుంచి బోనాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి పెద్దమ్మ గుడి చెరువు కట్ట వద్ద అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు.

**13వసారి బోనం.. కొనసాగుతున్న భక్తి సంప్రదాయం**

దండు సారయ్య అలియాస్ సారిక చౌదరి ఈ ఏడాదితో 13వసారి అమ్మవారి బోనం సమర్పించడం విశేషంగా నిలిచింది. ఏటా అమ్మవారిపై భక్తితో బోనం సమర్పిస్తూ వస్తున్న సారయ్య, ప్రజల క్షేమం కోసం ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. తన జీవితంలో బోనం సమర్పించడం ఒక ఆధ్యాత్మిక విశ్వాసంగా మారిందని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు.

**బోనం ఎత్తుకుంటే.. వర్షం వస్తుందంటూ విశ్వాసం**

సారయ్య బోనం ఎత్తుకున్న సందర్భాల్లో గతంలో పలుమార్లు వర్షాలు కురిశాయని ఆయన పేర్కొన్నారు. తాను బోనం ఎత్తుకున్న ప్రతిసారీ వర్షం రావడం అమ్మవారి ఆశీస్సులుగా భావిస్తున్నానని తెలిపారు. ఈసారి కూడా ఇల్లందు ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగుండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అయితే వర్షాలు కురవడం ప్రకృతి పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది; భక్తుల విశ్వాసంలో మాత్రం దీనికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక భావన ఉంది.

**బోనం ఎత్తుకున్న సారిక.. భక్తితో అడుగులు**

కొత్తకాలనీలోని సారయ్య నివాసం వద్ద బోనాల వేడుకలకు శ్రీకారం చుట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన బోనాన్ని సారయ్య స్వయంగా శిరస్సు పై ఎత్తుకున్నారు. మేళతాళాలు, డప్పుల మోత, అమ్మవారి నామస్మరణల నడుమ శివశక్తులు, భక్తులతో కలిసి ఊరేగింపుగా బయలుదేరారు.

**శివశక్తులతో కలిసి శివతాండవం**

బోనం ఊరేగింపులో సారిక చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శిరస్సు పై బోనం ఉంచుకుని శివశక్తులతో కలిసి నృత్యం చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. శివతాండవం చేస్తూ ముందుకు సాగడంతో భక్తులు పెద్ద ఎత్తున హర్షధ్వానాలు చేశారు. దారిపొడవునా ప్రజలు బోనానికి పూజలు చేస్తూ అమ్మవారి ఆశీస్సులు కోరుకున్నారు.

**అసలు బోనం ఎందుకు ఎత్తుకుంటారు?**

తెలంగాణలో బోనాల పండుగకు శతాబ్దాలుగా ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది. అమ్మవారికి భోజనం (నైవేద్యం) సమర్పించడమే 'బోనం' అనే సంప్రదాయం వెనుక ఉన్న ప్రధాన భావన. భక్తులు తమ కుటుంబం, గ్రామం లేదా పట్టణ ప్రజల క్షేమం కోసం అమ్మవారిని ప్రార్థిస్తూ నైవేద్యాన్ని సమర్పిస్తారు. అమ్మవారికి కృతజ్ఞతలు తెలపడం, కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవడం, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ప్రార్థించడం, సమాజంపై అమ్మవారి కరుణ ఉండాలని ఆకాంక్షించడం బోనం సమర్పణలో అంతర్లీనంగా ఉన్న విశ్వాసాలు.

**బోనం అంటే కేవలం నైవేద్యం కాదు.. ఓ భక్తి భావం**

సంప్రదాయబద్ధంగా వండిన అన్నం, పప్పు, పెరుగు తదితర పదార్థాలను ప్రత్యేకంగా సిద్ధం చేసి బోనంగా సమర్పిస్తారు. పసుపు, కుంకుమ, వేపాకులు, పూలతో బోనాన్ని అలంకరించి అమ్మవారి సన్నిధికి తీసుకెళ్తారు. ఇది భక్తుడు తన ఇష్టదైవానికి సమర్పించే కృతజ్ఞతకు ప్రతీకగా భావిస్తారు.

**శివశక్తుల నృత్యం.. భక్తికి ప్రతిరూపం**

బోనాల ఊరేగింపుల్లో శివశక్తుల నృత్యాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. మేళతాళాలు, డప్పుల మోతకు అనుగుణంగా శివశక్తులు నృత్యాలు చేస్తూ అమ్మవారి నామస్మరణతో ముందుకు సాగుతారు. భక్తి, ఆధ్యాత్మికత, తెలంగాణ జానపద సంస్కృతి కలిసిన అపూర్వ దృశ్యం బోనం ఊరేగింపుల్లో కనిపిస్తుంది.

**ప్రజల ఆయురారోగ్యాలే సారయ్య ఆకాంక్ష**

ఇల్లందు పట్టణంలోని ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని, ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని, పట్టణంలో ఎల్లప్పుడూ ప్రశాంత వాతావరణం నెలకొనాలని సారయ్య అమ్మవారిని ప్రార్థించారు. ప్రజల కష్టసుఖాల్లో నిత్యం భాగస్వామిగా ఉంటూ ప్రజా సేవ చేస్తున్న ఆయన బోనం ఎత్తుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

**ప్రజా సేవతో పాటు సంప్రదాయాల పరిరక్షణ**

13వ వార్డు కౌన్సిలర్‌గా దండు సారయ్య ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. అదే సమయంలో స్థానిక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణ సంప్రదాయాలను కొనసాగించడంలో భాగస్వామ్యం అవుతున్నారు.





**పెద్దమ్మ గుడి చెరువు కట్టకు బోనం**

నిర్వాసిత కాలనీ నుంచి ప్రారంభమైన బోనం ఊరేగింపు మేళతాళాలు, డప్పుల మోత, శివశక్తుల నృత్యాల నడుమ పెద్దమ్మ గుడి చెరువు కట్ట వద్దకు చేరుకుంది. అనంతరం సారయ్య బోనాన్ని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లందు ప్రజలందరి క్షేమం కోసం అమ్మవారిని వేడుకున్నారు.

**భక్తి.. సంప్రదాయం.. ప్రజా క్షేమం**

బోనం ఊరేగింపుతో కొత్తకాలనీ నుంచి పెద్దమ్మ గుడి చెరువు కట్ట వరకు భక్తి వాతావరణం నెలకొంది. అమ్మవారి నామస్మరణలు, మేళతాళాల మధ్య సాగిన ఈ వేడుక భక్తులను ఆకట్టుకుంది. బోనం సమర్పిస్తూ ప్రజల క్షేమం, సుభిక్షమైన వర్షాలు, పాడిపంటల సమృద్ధి కోసం అమ్మవారిని వేడుకున్న సారయ్య భక్తి కార్యక్రమం స్థానికంగా ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమం భక్తి, సంప్రదాయం, ప్రజా క్షేమం అనే మూడు భావాలను చాటిచెప్పింది.

---

# ఆదివాసీల ఆత్మగౌరవం కోసం పోరాడిన ధీరుడు కొమురం భీమ్

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**





మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9:
ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మణుగూరులోని హనుమాన్ టెంపుల్, అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని, కొమురం భీమ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసీ సమాజ హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం ఖిజల్, జంగల్, జమీన్‌ఖి నినాదంతో పోరాడిన ధీరుడు కొమురం భీమ్ అని ఆయన పోరాట పటిమ దేశంలోని ఆదివాసీలందరికీ ఎప్పటికీ స్ఫూర్తిదాయకం. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకుంటూనే ఆదివాసీలు విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక రంగాలు, మౌలిక వసతుల సాధనలో ముందుండాలని అన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణ కోసం మనమందరం ఐక్యంగా ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు.

అనంతరం ఆదివాసీ ఐక్యతను చాటుతూ యువతతో కలిసి నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే పాయం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీ అస్తిత్వానికి అండగా ఐటీడీఏ

**సంస్కృతి పరిరక్షణ.. సంక్షేమానికి పెద్దపీట**

**ఆదివాసీ బిడ్డల భవిష్యత్‌పై ఫోకస్**

**గిరిజన సంక్షేమమే లక్ష్యం ఆదివాసీ సంస్కృతికి సలాం!**

**చదువు.. ఉపాధి.. సంక్షేమం.. అన్నింటా చేయూత**

**గిరిజన బిడ్డలకు ఐటీడీఏ భరోసా**

**ఆదివాసీ సంప్రదాయాల పరిరక్షణకు పెద్దపీట**

**ఏజెన్సీలో సంక్షేమానికి కొత్త ఊపు**

**ఆదివాసీ అస్తిత్వం.. ఐటీడీఏ చేయూత**

**ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు**

**ఘనంగాగిరిజన సంక్షేమానికి ఐటీడీఏ కృషి : ఎమ్మెల్యే తెల్లం , పీవో రాహుల్**





భద్రాచలం, ఆగస్టు 9 (ప్రభాతవార్త)

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలంలోని ఆదివాసీ గిరిజన భవన్‌లో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి.రాహుల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, ఆదివాసీ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ కొండకోనల్లో జీవిస్తూ ప్రకృతి, అడవులు, వాగులు, వంకలను పరిరక్షి స్తూ తమ సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందిస్తున్న ఆదివాసీలకు ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఏజెన్సీ చట్టాల పరిరక్షణతో పాటు భూమి, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఐటీడీఏ పీవో బి.రాహుల్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని 'ఉద్దీపకం' వర్క్‌బుక్స్, కెరీర్ గైడెన్స్, వేసవి శిక్షణ శిబిరాలు, టీఎల్ఎం మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిట్, ఐఐటీ సీట్లు సాధించిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఉన్నత విద్యకు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. కోయ భాష అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత కోసం గ్రంథాలయాల అభివృద్ధి చేపట్టామని చెప్పారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ట్రైబల్ మ్యూజియం, భద్రగిరి మార్ట్ ఏర్పాటు చేశామని, కోయ ఆదివాసీల గట్టు, గోత్రాలు, కట్టుబాట్లు, ఇలవేల్పుల చరిత్రను పుస్తక రూపంలో అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాల కోసం వృత్తి నైపుణ్య శిక్షణలు అందిస్తున్నామని, వీటిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు అంబేద్కర్ కూడలి వద్ద ఆదివాసీ అమరవీరుల స్థూపాలకు నివాళులర్పించి, ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గిరిజన సంక్షేమానికి విశేష సేవలందిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పీవో బి.రాహుల్, ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, అధికారులు, సిబ్బందిని ఆదివాసీ సంఘాల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఏవో సున్నం రాంబాబు, ఏసీఎంఒ రమేష్, ఏటిడిఓ రాధమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, జిసిసిడిఎం సమ్మయ్య, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మాజీ ఎంపీ మీడియం బాపూరావు, భద్రాచలం సర్పంచ్ పూణెం కృష్ణ దొర, గిరిజన సంఘాల నాయకులు పాయం రవి వర్మ, శరత్ బాబు, మురళి, రమేష్, పుల్లయ్య, వీరస్వామి, కుంజా ధర్మ, సుధారాణి ,అరుణ ,వెంకటరావు వీరభద్రం వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజన సంఘాల నాయకులు, పాఠశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి మాతకు నదీహారతి

**అంగరంగ వైభవంగా భద్రాద్రిలో ఆధ్యాత్మిక వేడుక**

భద్రాచలం కల్చరల్, ఆగస్టు 9(ప్రభాతవార్త)

భద్రాచల పుణ్యక్షేత్రంలో గోదావరి మాతకు నదీహారతి కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆషాఢ బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరిం చుకుని గోదావరి కరకట్ట వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పురోహితుల సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రామవజ్జల రవికుమార్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో పూజలునదీహారతి సందర్భంగా పురోహితులు గోదావరి హారతి విశిష్టతతో పాటు ఆషాఢ బహుళ ఏకాదశి పర్వదిన ప్రాధాన్యాన్ని భక్తులకు వివరించారు. అనంతరం గణపతి పూజ నిర్వహించి, భక్తులతో దీపోత్సవం జరిపించారు. పూజా ద్రవ్యాలతో గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. లోకకల్యాణాన్ని ఆకాంక్షి స్తూ ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్తర కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని రామవజ్జల రవికుమార్ తెలిపారు. అనంతరం శాంతి మంత్ర పఠనం నిర్వహించారు. అక్కల శ్రీనివాసరాజు-జ్యోతిర్మయి దంపతుల తరఫున భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. నదీహారతి కార్యక్రమానికి అవసరమైన పూజా సామగ్రిని రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్, భద్రాచలం వారు సమకూర్చారు. కార్యక్రమంలో అశోక్‌కుమార్ శర్మ, సత్యప్రసాద్ శర్మ, పవన్‌కుమార్ శర్మ, రామాచార్యులు, జొన్నవిత్తుల చంద్రశేఖర్, తిరుపతిరావు, ఎన్ఎస్ఎన్ రెడ్డి, నరసింహాశర్మ, తేజశర్మతో పాటు పలువురు పురోహితులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాఢమాషా బోనాలు

## సందడిగా మారిన ప్రధాన రహదారి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త:



ఆషాఢమాస సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. లక్ష్మీ మ్మదేవి పల్లిలోని శ్రీనగర్ కాలనీ నుండి మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు ఎత్తుకొని శేషగిరినగర్ లోని డప్పు వాయిద్యాల నడుమ మడేలయ్య దేవాలయంలో బోనాలను సమర్పించారు. మహిళలు అట పాటలకు నృత్యాలు చేస్తూ సంబరంగా బోనాల పండుగను నిర్వహించి, అనంతరం పట్టణంలోని ఏ పవర్ హౌస్ బస్తీలో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి మ్మ, రజక సంఘం గౌరవ అధ్యక్షులు నేరెళ్ల రమేష్, కొత్తగూడెం టౌన్ అధ్యక్షులు సుంకరి అజిత్, కార్యదర్శి దురిశెట్టి కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు బుసరాజు, జంగంపల్లి రాజు, సంఘం నాయకులు కొలిపాక సత్యం, రాచర్ల సర్వేశ్వరరావు, ఎర్ర కనకారావు, మంచినీళ్ల శ్రీనివాస్, భూపెల్లి అంజయ్య, చింతమడక పోశం, శంకర్, కొత్తపల్లి కుమార్ పాల్గొన్నారు.

## మారెమ్మ గుడి వద్ద ఆషాఢ బోనాల సందడి

ఖమ్మం టౌన్, ఆగస్టు 9(ప్రభాతవార్త):



ఖమ్మం పట్టణంలోని మారెమ్మ గుడి వద్ద ఆషాఢ మాసం చివరి ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. శివశక్తుల విన్యాసాలు, పోతురాజు కోలాహలం, మేళతాళాలు, డప్పుల మోతలు, ఆడపడుచుల నృత్యాలతో ఆలయ పరిసరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఊరి బొడ్రాయి వద్ద నుంచి భక్తులు, మహిళలు, శివశక్తులు, పోతురాజులతో కలిసి ర్యాలీగా మారెమ్మ ఆలయం వరకు తరలివచ్చారు. మార్గమంతా డప్పుల మోతలు, మేళతాళాలు, నృత్యాలతో సందడి నెలకొంది. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రకృతి, గ్రామదేవతలను ఆరాధించడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలు, పశుసంపద, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసం తోషాలతో ఉండాలని కోరుకోవడం ఈ బోనాల సంప్రదాయం వెనుక ఉన్న విశ్వా సమని నిర్వాహకులు తెలిపారు. తరత రాలుగా వస్తున్న ఈ ఆచారాన్ని భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరామశర్మ, శివశక్తులు గుర్రం పద్మ, చిరు వరలక్ష్మి మ్మ, గుర్రమ్మ, జావీదు, నాగమణి, రంగమ్మతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి సీతక్క

దమ్మపేట రూరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆదివారం పాల్గొన్నారు. మారప్పగూడెం గ్రామంలో సహాయక సంఘ మహిళల కమ్యూనిటీ భవన నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన, నాచారం గ్రామంలో కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నాగుపల్లి గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణ పనులకు పనులను ప్రారంభించారు. సందర్భంగా మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ చిన్నారులకు మెరుగైన వసతులు, పౌష్టికాహారం, మహిళలకు పిల్లలకు సమర్థవంతంగా అందించేందుకు అంగన్వాడీలను బలోపేతం చేస్తున్నామన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిరంతర కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర అమోఘం

**ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి**

**కూసుమంచి మండలం నరసింహులగూడెంలో సీసీ కెమెరాలు ప్రారంభం**

**కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఏసిపి**



కూసుమంచి, ఆగష్టు 9(ప్రభాతవార్త )

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర అమోఘం అని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి మండలం నరసింహుల గూడెం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సర్పంచ్ కలికిణి సరిత ఆధ్వర్యంలో కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజు, ఇతర సిబ్బంది తో కలిసి ఏసిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ మంచి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు ఘోరాలు అన్నింటిని చేదించడంలో సీసీ కెమెరాల పాత్ర అగ్ర భాగాన ఉందన్నారు. ఎలాంటి నేరం జరిగిన ప్రస్తుతం సీసీ కెమెరాలు మీదనే ఆధారపడి దర్యాప్తు చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ సీసీ కెమెరాల నుంచి సేకరించిన డేటా ఆధారంగా అనేక అవినీతి, అసాంఘిక కార్యకలాపాలు బహిర్గతమవుతున్నాయని తద్వారా నేరస్తులకు శిక్ష పడుతుంద న్నారు. గ్రామంలో ఏ అవాంఛనీయ ఘటన జరిగిన ఇకనుంచి ఈ సీసీ కెమెరాలు డేటా ఆధారంగా ఛేదించడానికి అవకాశం ఉందన్నారు. అనునిత్యం గ్రామంలోకి కొత్త వ్యక్తులు వస్తే వారి కదలికలు శాశ్వతంగా రికార్డు చేయబడ తాయని అన్నారు. ఈ సందర్భంగా కెమె రాల ఏర్పాటుకు సహకరించిన సర్పంచ్, గ్రామస్తులు, ఉద్యోగస్తులు, దాతలు అందరిని ఏసిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలికిని సరిత పాలకవర్గ సభ్యులతోపాటు, ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సైలు జే నాగరాజు, దివ్య, ఇతర సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు.

పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 9.

మండల వ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని 23 గ్రామపంచాయతీల పరిధిలో గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, గిరిజన నాయకులు, ఉద్యోగులు,యువత ఆధ్వర్యంలో ఆదివాసీ జెండాలను ఎగురవేసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఆదివాసీల హక్కులు,సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు రాబోయే తరాలకు వాటిని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇ బయ్యారం,జానంపేట గ్రామాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు.గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించిన యువతీ యువకులు, మహిళలు,చిన్నారులు ర్యాలీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.డప్పుల మోతలు,సంప్రదాయ వాయిద్యాల నడుమ సాగిన ర్యాలీలు స్థానికులను ఆకట్టుకున్నాయి. గిరిజన యువత ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కళాకారులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమాలకు ఆదివాసీ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ హాజరై ఆదివాసీ సమాజానికి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు,





అస్తిత్వం,సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అడవులు,జలాలు, భూమితో విడదీయరాని అనుబంధం కలిగిన ఆదివాసీ సమాజం తన హక్కుల కోసం నిరంతరం పోరాడుతోందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఆదివాసీ తెలుసుకుని వాటి పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు.ఆదివాసీ దినోత్సవం కేవలం వేడుకలకు పరిమితం కాకుండా గిరిజనుల సమస్యలు,అభివృద్ధి, విద్య, వైద్యం,ఉపాధి, మౌలిక వసతుల కల్పనపై చర్చించే రోజుగా ఉండాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో రహదారులు, తాగునీరు,విద్యుత్, వైద్య సదుపాయాలు, విద్యా అవకాశాలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజన యువత విద్యతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.మండలంలోని 23 గ్రామపంచాయతీల పరిధిలో నిర్వహించిన కార్యక్రమాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు,ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పలువొట్ల ఆదివాసీ వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు.ఇ బయ్యారం, జానంపేటలో నిర్వహించిన భారీ ర్యాలీలతో పినపాక మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఆదివాసీ ఐక్యతను చాటారు.కార్యక్రమాల్లో జాతీయ ఆదివాసి జిల్లా అధ్యక్షులు గొగ్గల రామకృష్ణ, మండల అధ్యక్షుడు కొమరం శ్రీను,ఉద్యోగ సంఘాల నాయకులు,ఉద్యోగులు, సర్పంచులు,గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు, మహిళలు,యువత తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన ఆదివాసి సంబరాలు

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 09

: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నేపథ్యంలో ఆదివారం అశ్వాపురం మండల కేంద్రంలో ఆదివాసీల సంబరాలు అంబరాన్ని అంటాయి. జల్ జంగిల్ జమీన్ నినాదాలతో ప్రధాన వీధులన్నీ మార్మోగినాయి. ఆదివాసి సంప్రదాయ నృత్యాలతో కన్నుల పండుగగా ర్యాలీ నిర్వహించారు.ఆదివాసి జేఏసీ,తుడుందెబ్బ, ఆదివాసి సంఘాల వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా ఆదివాసీ జెండాను మండల జేఏసీ అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు ఆవిష్కరించి ,ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీమ్,బిర్సా ముండా కు నివాళులర్పించారు.అనంతరం ఆటపాటలతో చింతిర్యాల క్రాస్ రోడ్ నుంచి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీగా వెళ్ళి అంబేద్కర్ ఫోటోకు పూల మాల వేశారు.తదనంతరం సభా ప్రాంగణానికి చేరుకొని మండల పరిధిలో గల ఆదివాసి సర్పంచులకు జేఏసీ తరుపున సన్మానం చేశారు.జేఏసీ అధ్యక్షుడు నరసింహారావు



మాట్లాడుతూ,భారత రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ ద్వారా ఆదివాసీల హక్కులకు ప్రత్యేక రక్షణ కల్పించిందని,ఆ హక్కులను తెలుసుకొని చట్టబద్ధంగా వినియోగించుకోవాలని, అడవి,భూమి,జీవనోపాధి, స్వయం పాలన వంటి హక్కులను పరిరక్షించుకోవడానికి అందరం ఐక్యంగా ఉండాలన్నారు. యువత చదువుల్లో, ఉద్యోగాల్లో, క్రీడల్లో, రాజకీయాల్లో ముందుకు రావాలని,అదే సమయంలో తమ మూలాలను, తమ సంస్కృతిని మరవకూడదని,ఐక్యతే మన బలమన్నారు. ఈ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మన హక్కులను కాపాడుతూ,మన సంస్కృతిని నిలబెడుతూ, భావితరాలకు మంచి భవిష్యత్తును అందిద్దామని ఆదివాసీ ప్రజల హక్కులను పరిరక్షించే లక్ష్యంతో ముందుకు వెళ్దాం అన్నారు. ఆదివాసీ దినోత్సవం రోజున ఏదో జెండా ఎగరవేశాము మా వంతు అయిపోయిందని అనేలా కాకుండా మన హక్కులు ఎందుకు పోతున్నాయి, చట్టాలు ఎటు పోతున్నాయి,1/70 చట్టం అసలు అమలవుతుందా అని ప్రతి ఆదివాసి ఆలోచన చెయ్యాలని,ఆదివాసీల తరుపున పోరాటాలు చెయ్యటానికి సిద్ధంగా ఉన్నామని,మన చట్టాలు, మన హక్కులు అమలయ్యే విధంగా ప్రభుత్వాలపై పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని,ప్రతి ఒక్క ఆదివాసి కూడా తమ హక్కుల సాధనకై పోరాటం చేస్తే ముందు భవిష్యత్ తరాలకు మనం అందించేది మన హక్కులు చట్టాలు మాత్రమేనని తెలిపారు.ఆదివాసీలు రాజకీయాలకు అతీతంగా మన జాతి కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివారం జేఏసీ,తుడుం దెబ్బ,ఆదివాసి సంఘాల నాయకులు,ఆదివాసి సర్పంచులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## వరుణ యాగానికి భద్రాద్రి వైదిక బృందం

భద్రాచలం కల్చరల్, ఆగస్టు 9(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక వరుణ యాగంలో పాల్గొనేందుకు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి చెందిన వైదిక సిబ్బంది ఆదివారం భద్రాచలం నుంచి బయలుదేరారు. ఈ మహాయాగానికి వైదిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే భద్రాద్రి క్షేత్రం నుంచి వేద పండితులు, అర్చకులు హాజరుకానున్నారు. వేద మంత్రోచ్ఛారణలతో ప్రకృతిని శాంతింపజేసి, సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలకు సుఖసంతోషాలు, సౌభాగ్యం కలగాలని సంకల్పంతో వరుణ దేవుడిని ఆరాధిస్తూ యాగ క్రతువులను నిర్వహించనున్నారు. వేదకాలం నుంచి కొనసాగుతున్న వరుణారాధనకు ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉందని వైదికులు పేర్కొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నుంచి బయలుదేరిన వైదిక సిబ్బంది నాగార్జునసాగర్‌లో జరిగే యాగ క్రతువుల్లో నిర్ణీత వైదిక విధానాల ప్రకారం పాల్గొననున్నారు. యాగశాలలో వేదఘోషలు, మంత్రపుష్పాలు, హోమాగ్ని ప్రజ్వలన, ఆహుతుల సమర్పణ తదితర క్రతువులు శాస్త్రోక్తంగా కొనసాగనున్నాయి. భద్రాద్రి




రామక్షేత్రానికి చెందిన వైదిక సిబ్బంది ఈ మహాయాగంలో పాల్గొనడం పట్ల దేవస్థానం వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. భద్రాచలం నుంచి బయలుదేరిన వైదిక బృందానికి దేవస్థానం అధికారులు, అర్చకులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. వరుణ దేవుని అనుగ్రహంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు కళకళలాడాలని, ప్రజలంతా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని భద్రాద్రి సీతారామచంద్రస్వామిని ప్రార్థించారు.




## పీకే ఓసీ4లో కార్మికుడి మృతిపై విచారణ చేపట్టాలి



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 09:

మణుగూరు ఏరియా పీకే ఓసీ4 దుర్గ ఆఫ్ ఓబీ కంపెనీలో లోడర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న రాంగ్ బహదూర్ పటేల్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై సమగ్ర విచారణ జరపాలని మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... కార్మికుడు మృతి చెందితే స్థానిక సింగరేణి ఆస్పత్రికి తరలించకుండా భద్రాచలం ఆస్పత్రికి తీసుకెళ్లడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, నిజాలను దాచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ ఘటనపై మణుగూరు సింగరేణి జీఎం స్పష్టమైన వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులు సంస్థాగత విచారణ జరపాలని కోరారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రేణుక, సుజాత, పార్వతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం కలిసిన ఉపసర్పంచ్‌ల సంఘం నాయకులు



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 09:

తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల సంఘం కార్యదర్శిగా ఎన్నికైన గాండ్ల సురేష్, జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అచ్చా నవీన్ ఆదివారం మణుగూరులోని క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, గ్రామ పంచాయతీల బలోపేతానికి, ఉపసర్పంచ్‌ల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిరినాకి నవీన్, కురం రవి, ఆవుల సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకై ఫాగింగ్.

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 09:

మొండికుంట గ్రామపంచాయతీలో సర్పంచ్ మట్ల సంధ్య ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకై ఫాగింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మట్ల సంధ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎల్లప్పుడు పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, కార్యక్రమంలో ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలలో తమ బాధ్యతగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా విష జ్వరాల బారిన పడకుండా సురక్షితంగా ఉంటామన్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు.

## హక్కుల పరిరక్షణక దినంగా జరపాలి:అమర్లపూడి పిలుపు



**దమ్మపేట, ఆగస్టు 09, ప్రభాతవార్త:**

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని హక్కుల పరిరక్షణక దినంగా జరపాలని ఎఐయుకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. ఆదివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని దమ్మపేట మండలంలో లింగాలపల్లి, గురవాయిగూడెం,గండుగలపల్లి, దమ్మపేట గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో జండా ఎగరవేసి అమరవీరులకు జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమాలలో జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నేడు ప్రజాస్వామ్యవాదులు ఆదివాసులందరూ హక్కుల పరిరక్షణ దినంగా జరుపుకోవాలని అన్నారు అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ఒకప్పుడు స్వాతంత్రంగా స్వచ్ఛంగా అడవులను అనుభవిస్తూ జీవించిన ఆదివాసి ప్రజలుకు ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి హక్కులను కాలరాస్తున్నయని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విధానాలను తిప్పి కొట్టాలని ఈ ప్రపంచ దినోత్సవ సందర్భంగా తెలియపరుస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులను అడవి నుండి దూరం చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని టైగర్ జోన్ ల పేరుతో ఆదివాసులకు అడవిలో నుండి దూరం చేసి వారి హక్కులను కాలరాసే ప్రభుత్వం ఈ జిఓ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు పండూరి వీరబాబు, పాపారావు, సోమవరపు నారాయణ, పాల వెంకమ్మ, పాల సూరి, ఊకే అప్పారావు, చేప ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న సోయం



**దమ్మపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

మండలం కేంద్రం దమ్మపేటతో పాటు నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో జరిగిన ఆదివాసీ దినోత్సవ వేడుకలలో జిల్లా నాయకులు సోయం వీరభద్రం పాల్గొన్నారు. ఈక్రమంలో అశ్వారావుపేటలో కోమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ, సోయం గంగులు, మద్ది రామ్‌చందర్ విగ్రహాలకు పులామల వేసి ఘనా నివాళులు అర్పించారు. అలాంటి గోప్ప యోధులని, ఆదర్శప్రాయశీగా తీసుకోవలన్నారు. దమ్మపేట మండలం కేంద్రంలో కుడా ఆదివాసి యోధుడు సోయం గంగూలు గారి విగ్రహం ఎర్పాటు చెసి ఐదు ఎకరాలు లో ఆదివాసులు కోసం కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క, కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే జారే ఆధినారాయణ, మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘ అధ్యక్షులుగా శ్రీనివాస్

**చిలుకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త :**

చిలుకూరు మండల కేంద్రంలోని కస్తూరి అప్పారావు ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన మున్నూరు కాపు సంఘ గ్రామ సమావేశంలో మున్నూరు కాపు పటేల్ ట్రస్టు వ్యవస్థాపకులు రజనీకాంత్ సమక్షంలో చిలుకూరు గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షులుగా శ్రీరాపురపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఆవుల శ్రీను, ఎలగుండ ప్రభాకర్, భద్రం రాజు పిచ్చయ్య, జనరల్ సెక్రెటరీగా కస్తూరి వెంకటేశ్వర్లు ( ఎల్ఐసి) కోశాధికారిగా పూల వాసు, కస్తూరి సత్యం, నరేందర్, గౌరవ సలహాదారులుగా కస్తూరి సైదులు, గంగాధర్ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా మున్నూరు కాపు నూతన గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి మున్నూరు కాపు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## చాత్రోపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 9, ప్రభాత వార్త :**

వారంతా 39 ఏళ్ల నాడు ఖమ్మం ప్రభుత్వ టీచర్ శిక్షణా కేంద్రం (టిటిసి)లో శిక్షణ పొందిన చాత్రోపాధ్యాయులు. 90 శాతం మందికి పైగా ఉపాధ్యాయులుగా పనిచేసిన వారే. వివిధ జిల్లాల్లో పనిచేసి కొందరు పదవి విరమణ చేయగా కొందరు ఉద్యోగం చేస్తున్నారు. నాటి మధుర స్మృతుల్ని నెమరువేసుకునేందుకు కలవాలనుకున్నారు. 1987 1988 టిటిసి బ్యాచ్ చాత్రోపాధ్యాయులు. ఓ నలుగురు మిత్రులు కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేశారు. ఎవరుకు తెలిసిన వారిని వారు ఆ గ్రూపులో యాడ్ చేశారు. 200 మంది ఉన్న ఈ బ్యాచ్లో 150 మందికి పైగా యాడ్ అయ్యారు. అనుకున్నదే తడువుగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవాలనుకున్నారు. ఆదివారం నగరంలోని ఓ హోటల్లో సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. మహబూబ్ నగర్, వరంగల్, మహబూబాబాద్, హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నుంచి 100 మందికి పైగా హాజరయ్యారు. ఇన్నేళ్ల తర్వాత కలుసుకున్న వారిలో ఆనందం వెల్లివిరిసింది. ఆనాటి మధుర స్మృతుల్ని నెమరువేసుకున్నారు. తమ తమ కుటుంబాలను పరిచయం చేసుకున్నారు. ఆనాడు ట్రైనింగ్ సెంటర్లో జరిగిన సంఘటనలు గుర్తు చేసుకుని 60లో 20కి వెళ్లారు. నాటి గురువులని సన్మానించారు. ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు సందడి చేశారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఆనాటి టిటిసి రిప్రజెంటివ్లు చింతమనేని వెంకటేశ్వరరావు, రవీంధ్రరెడ్డి లతో పాటు ఖమ్మంకు చెందిన మోహన్దాస్, బాబురావు, ఎ. నాగేశ్వరరావు, ఎం. నరసింహులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి



**కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

ఆదివాసి గిరిజన చట్టాలను పాలక ప్రభుత్వాలు పటిష్టం గా అమలు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా కామేపల్లి క్రాస్ రోడ్ లో ఆదివాసి సంఘ నాయకు లు మూతి ముత్తయ్య చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు.ఈ కార్య క్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆదివాసి గిరిజన తెగలు అన్ని ఏకం కావాలని తద్వారా హక్కులను సాధించుకోవాలని



కోరారు. ఆదివాసి సంస్క ృతి, సాంప్ర దాయాలు,ఆదివాసి హక్కు లు, చట్టాలను కాపాడుకో వాలని కోరారు.ఆదివాసి గిరిజన చట్టాలు ఉన్నప్ప టికీ ఇంకా వారికి అన్యాయ మే జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఊట్కూర్ సర్పంచ్ ఈసం హనుమం తరావు,మాజీ సర్పంచ్ కొ డెం సులోచన,జి.వెంకటేశ్వ ర్లు,భాస్కర్,ఎట్టి రాములు, వెంకటేశ్వర్లు,జార సారయ్య,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అమ్మవారి అంతర్ మందిర్ దర్శనం

**దమ్మపేట రూరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త :**



శ్రావణ పౌర్ణమి, రాఖీ పౌర్ణమి పండగ రోజు గాయత్రి అమ్మవారు అంతర్ మందిర్ దర్శన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగ ంతుం దని శ్రీ ప్రేమ్ సుస్థిర గురూజీ ఆశ్రమ వ్యవస్థాపకుల తెలిపారు.27, గురువారం ఉదయం గం,8:30 నుంచి గం 12 వరకు మాత్రమే భక్తులకు గాయత్రి మందిరంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. 28 శుక్రవారం ఉదయం గం, 5 నుండి అమ్మవారికి అభిషేకము, అలంకరణ, 7.30 గంటలకు అమ్మవారికి రక్షాబంధనము, 9 గంటలకు సామూహిక మణి ద్వీప వర్ణన పారాయణము అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం కలదని కుల మతాలకతీతంగా కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## కొత్త పైపులైన్ కొరకు మంత్రికి విజ్ఞప్తి



**దమ్మపేట రూరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త**

:మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన పంచాయతీరాజ్ శాఖ, అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయను సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు సిమెంట్ వాటర్ పైప్ లైన్ బదులుగా పివిసి పైప్ లైన్, మల్లారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మినీ వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని సీతక్కను కోరారు.

## ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 09, ప్రభాతవార్త:**

జమ్మిగూడెంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి, ఆదివాసీ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆదివాసీ బిడ్డలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట వార్డు కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి, కాసాని పద్మచంద్రమోహన్, వగ్గెల పూజ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసీ బిడ్డలను ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నారులకు విద్య యొక్క ప్రాముఖ్యత, విద్య ద్వారా భవిష్యత్తులో సాధించగల అవకాశాల గురించి వివరించి, ప్రతి ఒక్కరూ విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఆదివాసీల హక్కులు, సంస్క ృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని పలువురు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆదివాసీ యువత విద్యలో ముందుండి, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మిగూడెంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆదివాసీల ఐక్యతను చాటిచెప్పడంతో పాటు, విద్యా ప్రాధాన్యతను తెలియజేసేలా సాగింది. ఈ కార్యక్రమంలో వేదాంతపురం మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ కాశీ కలహస్త్రీ, ఇస్లావత్ లక్ష్మి, జుజ్జూరపు శ్రీరామమూర్తి, ఆరేపల్లి గోవింద్, గుడవర్థి వెంకటేశ్వరరావు, అంకత మల్లికార్జునరావు, కేశప్పగూడెం సర్పంచ్ భవాని పాల్గొన్నారు.

# విందు భోజనం..! విషపూరిత వడ్డన..!

**!ప్లాస్టిక్ ప్లేట్లు..గ్లాసుల వైపు జనం మొగ్గు.**

**ముప్పు అని తెలిసినా..పెరుగుతున్న వినియోగం**

**.పెళ్లి విందు వరకు ఇదే పరిస్థితి.**

ఏన్కూరు,ఆగస్టు 09, ప్రభాత వార్త :(

పస్తుతం పెళ్లిళ్లు..ఇతర శుభకార్యాల నుండి సందడి నడుమ..విందు భోజనాలలో విస్తృతంగా వాడుతున్న ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లు..గ్లాసులు..ఆరోగ్యానికి నిశ్శబ్ద ముప్పుగా మారుతున్నాయి.లోహ పాత్రలను వదిలి ప్లాస్టిక్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు.ముప్పు అని తెలిసినా సౌలభ్యం..తక్కువ ఖర్చు పేరుతో ఈ వాడి పారేసే ప్లేట్లు వినియోగ ము విపరీతంగా పెరిగినప్పటికీ..వాటి వలన కలిగే ఆరోగ్యకరమైన ప్రమాదాలను చాలా మంది పట్టించుకోవడం లే దనే ఆందోళన వ్యక్తం అవుతుంది.ప్లాస్టిక్ ప్లేట్లులో వేడి విందు భోజనం..చేయడం అత్యంత విషపూరితం..వేడి ఆ హారం తగలగానే ప్లాస్టిక్ కరిగి..విష రసాయనాలు ఆరోగ్యములో కలుస్తాయి.దీని వలన అనేక ఆరోగ్య ప్రమాదాలు ఎదురవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. టీ కప్పుల నుంచి..పెళ్లి విందు వరకు అదే పరిస్థితి.పెళ్లిళ్లు..ఇతర శుభకార్యాలు..టీ దుకాణాలు..ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు ఎక్కడ చూసినా టీ కప్పులు..ప్లాస్టిక్ గ్లాసులు.. ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగమే అధికంగా కనిపిస్తుంది.సౌలభ్యం..తక్కువ ఖర్చు కారణంగా ఇవి ప్రజల జీవితంలో భాగ



మైపోయాయి.అయితే ఈ సౌలభ్యం వెనక దాగివున్న ఆరోగ్య సమస్యలు ఇప్పుడు ఒక్కొక్కటిగా బయట పడుతు న్నాయి.వేడి వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ ప్లేట్లలో వడ్డించినప్పుడు ప్లాస్టిక్ కరిగి విష పూరితం అవుతుంది.ఈ రసాయనా లు ఆహారంతో కలిసి జీర్ణక్రియ సమస్యలు..హార్మోన్ల అసమతుల్యత..మరియు జీర్ణకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.దీనివలన ప్లాస్టిక్ పాత్రల వినియోగంపై ఆందోళన వ్యక్తం అవుతుంది.వేడి ఆహారము వల్ల ప్లాస్టిక్ లోని రసా యనాలు..ఆహారములో కరిగి..దీర్ఘ కాలంలో కణాలపై ప్రభావం చూపి క్యాన్సర్ ముప్పును పెంచే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఒక వ్యక్తి ప్లాస్టిక్ ప్లేట్ లో ఎక్కువసేపు వేడి ఆహారాన్ని తీసుకుంటే..ఆ రసాయ నాలు హార్మోన్ల అసమతుల్యతలకు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయని హెచ్చరిస్తున్నారు.సౌలభ్యం కోసం తీసు కునే చిన్న నిర్ణయాలు..భవిష్యత్తులో పెద్ద ఆరోగ్య సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉందని



నిపుణులు హెచ్చరిస్తు న్నారు.శుభకార్యాలు..ఆరోగ్యానికి శాపంగా మారక ముందే ప్రజలు అప్రమత్తం కావలసిన అవసరం ఉందని సూచి స్తున్నారు.వేడిగా ఉన్న అన్నం..సాంబారు లేదా..టీ ని.. ప్లాస్టిక్ లేదా థర్మకోల్ పాత్రలలో వడ్డించినప్పుడు..వాటిలో ఉండే విషపూరిత రసాయనాలు ఆహారంలో కలిసిపోతాయి.ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి.. డాక్టర్ నంద్యాల బాలకృష్ణ.ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి.ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి హానికరం.ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి.ప్లాస్టిక్ ప్లేట్ల నుండి వివిధ రసాయనాలు.. ఆహారంలోకి కలిసి జీర్ణక్రియ సమస్యలు..హార్మోన్ల సమస్యలు..ఇంకా క్యాన్సర్ వంటి వ్యాధుల ముప్పు పెరుగుతుం ది.ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికే కాకుండా..పర్యావరణానికి కూడా తీవ్రమైన ముప్పు ఏర్పడుతుంది.ప్లాస్టిక్ ప్లేట్లకు.. బదులుగా పింగాణి పేట్లను..సిరామిక్..గాజు పాత్రలు..స్టెయిన్ లెస్..స్టీల్ ప్లేట్లు ఉపయోగిస్తే మేలని సూచిస్తున్నా రు.




## ఆదివాసి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి



కారేపల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త

ఆదివాసీల హక్కుల సాధనకై ప్రభుత్వాలకు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆదివాసీ నేతలు అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివారం సింగరేణిమండలం పేరుపల్లి గ్రామం లో ఏ హెచ్ పి ఎస్ ఆదివాసి పోరాట హక్కుల సమితి ఏఐ టిఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫారం ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో సంఘం జెండాను ఎగురవేసి ఆదివాసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు అలెం గురవయ్య ధనసరి శ్రీను యదలపల్లి శీను అలెం బాలరాజు మాట్లాడుతూ ఆదివాసి హక్కులకై స్వయం పాలనకై ఆదివాసి గోండు వీరులు వీర వనితలు జల్ జంగిల్ జమీల్ నినాదంతో పోరాడారన్నారు. తెలంగాణ సాయుధ సాయుధ పోరాటం నక్సల్ బరిశ్రీకాకుళం పోరాటాల సాధించుకున్న 170 యాక్ట్ 2006 అటవీ హక్కుల చట్టం పిసా చట్టం ఫిఫ్త్ సిక్స్త్ షెడ్యూల్ ఆదివాసి చట్టాలను నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నట్లు తెలిపారు. ఆదివాసులను అడవుల నుండి వెళ్ళగొట్టి వారి భూములను అందులో ఉన్న ఖనిజ సంపదను బహుళ జాతి సంస్థలకు ఆదాని అంబానీలకు కట్టపెట్టే విధంగా చట్టాలను రూపొందిస్తున్నారని వీటికి వ్యతిరేకంగా ఆదివాసి ప్రజలందరూ ఐక్యమై సాధించుకున్న చట్టాలను అమలుకై పోరాటాలలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు ఆలయం గురువయ్య వెంకన్న కోటయ్య నాగేశ్వరరావు సంపత్ సుగుణ మంగమ్మ స్వరూప సావిత్రి కోటమ్మ నిరోష తదితరులు పాల్గొన్నారు

# తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత

కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాత వార్త

: స్నేహితులంటే కలిసి సరదాగా తిరగడమే కాదు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అని నిరూపించారు.అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ సత్తార్ కొమ్మినేపల్లి హైస్కూల్లో 198586 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివాడు.అబ్దుల్ సత్తార్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు



తెలుసుకున్న స్నేహితులు తమ వంతు సహాయంగా రూ.20 వేలను ఆదివారం కామేపల్లి మండలం పండితాపురంలో అతనికి అందించి సంతోషంలోనే కాదు కష్టాల్లో కూడా తాము తోడుంటామని భరోసాని చ్చారు.మిత్రులు చేసిన ఈ మంచి పనిని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి నాగేశ్వరావు, గుత్తా రవి, యర్రనాగుల వెంకటేశ్వర్లు, అంబడిపూడి వీరయ్య, ఫకీరయ్య, కటకం శ్రీనివాసరావు, కె. వెంకటనారాయణ , బాదావత్ హేమ్ సింగ్, రాములు, బూరుగడ్డ నాగయ్య, పసుమర్తి నాగలక్ష్మి, గుంటుపల్లి పుష్పలత పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఉపేక్షించం



కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త :

అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరు సహకరించాలని టిడిపి జిల్లా నాయకులు అజ్మీర హరినాయక్, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారా యణ,మండల సీనియర్ నాయకులు పుచ్చకాయల రామకృష్ణ కోరారు.అభివృ ద్ధి పనులను అడ్డుకుంటే ఎంత మాత్రం ఉపేక్షించమని కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు అన్నారు.కామేపల్లి నుండి పెద్ద చెరువు కట్ట మీదుగా ఖమ్మం ఆర్ అండ్ బి రోడ్డు వరకు రోడ్డు నిర్మా ణ పనులను కొందరు అడ్డు కోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు.అభివృద్ధి చేసే వారిని అందరూ అభినంది స్తారని అన్నారు.అభివృద్ధి విషయంలో వర్గ బేధాలు చూపవద్దన్నారు. అవసరమైతే అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభివృద్ధి చేసే నాయకులకు తాము అండగా నిలబడతామని వారు స్పష్టం చేశారు.

## గ్రామాల్లో దోమల బెడద

నడిగూడెం, ఆగస్టు 9, ప్రభాతవార్త:

మండలంలో వివిధ గ్రామాలలో దోమల బెడద తీవ్రమైంది. సాయంత్రం 6 గంటలు కాగానే దోమలు అలముకుంటున్నాయి. వీధుల్లో, గృహాల్లో దోమలు ముసురుతున్నాయి. దీంతో ప్రజలు జ్వరాల బారిన పడుతు న్నారు. వర్షాలు కురుస్తుండడంతో దోమల తీవ్రత పెరిగింది. గ్రామపంచాయతీలలో పాలకవర్గాలు దోమల నివారణ మందులను పిచికారి చేయాలని పలువురు కోరుతున్నారు. లేనిపక్షంలో ఎంతోమంది జ్వరాల బారిన పడే అవకాశం ఉంది. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు కూడా ప్రబలుతున్నాయి. దీంతో వైద్యశాఖ అధికారులు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారు. దోమకాటుతో జ్వరాలు రాకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ గ్రామపంచాయతీ పాలకవర్గా లు చల్లిస్తున్నారు. దోమల బెడద తీవ్రత చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## జైల్ బరో విజయవంతం చేయండి

నడిగూడెం, ఆగస్టు 9, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు నిర్వహించే జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు మండలంలో ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేసి పోస్టర్లు విడుదల చేశారు. మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న మాట్లాడు తూ పెద్ద సంఖ్యలో కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

## నేడు ముచ్చర్ల జాస్తిపల్లి లో విద్యుత్ సరఫరా నిలుపుదల

కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చ ర్ల, జాస్తిపల్లి గ్రామాలలో సో మవారం విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగు తుందని కొత్త లింగాల ట్రాన్స్ కో ఏ ఈ ఎన్.శ్రీనివా సులు ఆదివారం తెలిపారు. ముచ్చర్ల టౌన్ ఫీడర్ గ్రామం లో విద్యుత్ లైన్ కు ఆటం కం కలిగిస్తున్న చెట్ల కొమ్మ లు తొలగించడం,ట్రాన్స్ ఫా ర్మర్ల మరమ్మతు పనులు నిర్వహిస్తున్నందున ము చ్చర్ల,జాస్తిపల్లి గ్రామాలలో ఉదయం 8:30 గంటల నుం చి మధ్యాహ్నం 12:00 గం టల వరకు విద్యుత్ సరఫ రా నిలిపివేస్తున్నట్లు తెలి పారు.ఈ విషయాన్ని విద్యు త్ వినియోగదారులు గమ నించి విద్యుత్ శాఖకు సహ కరించాలని ఆయన కోరా రు.

## నేడు కామేపల్లి మండలం లో సిపిఐ ప్రజా చైతన్య యాత్ర

**విజయవంతం చేయండి: పుచ్చకాయల వెంకటేశ్వర్లు**

కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం లో సిపిఐ ప్రజా చైతన్య యాత్ర ను సోమవారం నిర్వహిస్తు న్నట్లు సిపిఐ మండల పార్టీ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఏపూరి లతాదే వి ఆదివారం తెలిపారు. మండల పరిధిలోని ఊట్కూర్,కామేపల్లి,తాళ్ల గూడెం, మర్రిగూడెం, కొత్త లింగాల, ముచ్చర్ల క్రాస్ రోడ్, పండితాపురం గ్రామా లలో చైతన్య యాత్ర నిర్వ హిస్తున్నట్లు తెలిపారు.యా త్రలో పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.మండల పరిధిలోని సిపిఐ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం జెండాలను ఆవిష్కరించిన ఆదివాసి నాయకులు

**ఆళ్ళపల్లి 09ఆగష్టుప్రభాతవార్త**

మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామాలు ఆకుపచ్చ శోభను సంతరించుకున్నాయి. గిరిజన తెగల సంస్కృతి, సంప్రదాయాలు, హక్కుల పోరాటాలకు ప్రతీకగా నిర్వహించే "ప్రపంచ ఆదివాసీ దినోత్సవం" ఆదివారం ఇక్కడి ఆదివాసి గ్రామాలలో పండుగ వాతావరణాన్ని తలపించింది. కొమురం భీమ్, బిర్సా ముండాల స్మరణలో...తెల్లవారుజాము నుంచే యువకులు, మహిళలు ప్రత్యేక దుస్తులు ధరించి సంప్రదాయ రీతిలో సంబరాల్లో మునిగితేలారు. ఆళ్ళపల్లి ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పాయం రమేష్ అధ్యక్షతన మర్కోడు గ్రామంలోసర్పంచ్ సుతారి రమాదేవి , మండల కేంద్రంలో ఏఈడబ్ల్యూసీప జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు ఆదివాసీ ప్రతీకగా వచ్చ జెండాలను ఎగురవేశారు. జల్ జంగిల్జమన్" అంటూ గొంతుకలిపి



నినాదాలు చేశారు. పోరాట యోధులు కొమరం భీమ్, బిర్సా ముండాల విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి గిరిజనులు తమ గౌరవపూర్వక అంజలి ఘటించారు. ఐక్యరాజ్యసమితి ఈ ఏడాది అందించిన "ఆదివాసీ మంత్రసానులు, సాంప్రదాయ వైద్యులను గౌరవిద్దాం జీవితాన్ని, క్షేమాన్ని కాపాడుకుందాం" అనే ఇతివృత్తాన్ని సభల్లో ప్రధానంగా ప్రస్తావించారు. తరతరాలుగా ప్రకృతి ఒడిలోనే పెరుగుతూ, అడవి మొక్కలతో ప్రాణరక్షణ అందిస్తున్న గిరిజన వైద్యుల, మంత్రసానుల ప్రాముఖ్యతను నాయకులు కొనియాడారు. సమావేశాల్లో మాట్లాడిన ఆదివాసి నాయకులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు రాజ్యాంగం కల్పించిన గిరిజన చట్టాలు పటిష్టంగా అమలుకావాలని, ప్రభుత్వ భూములను ఆక్రమణదారుల నుంచి కాపాడేందుకు యువత ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కొమురం భీమ్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ నమిష్టిగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావుపాటు మాజీ ఎంపీపీలు పెండకట్ల పాపారావు, పడిగ సమ్మయ్య పాల్గొన్నారు. అలాగే ఆదివాసీ రాష్ట్ర జేఏసీ నేతలు తుమ్మ నాగరాజు, కొమరం సత్యనారాయణ, బట్టు సురేష్, సుతారి కృష్ణ, గొగ్గల గాదెరాజు, గౌరబోయిన సుబ్బారావు, గొగ్గల వినోద్, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం వెంకటకృష్ణ, జారా భాస్కర్, ఈసం సాంబశివరావు తదితరులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఘనంగా సిపిఐ ప్రజా చైతన్య యాత్ర

**ఆళ్లపల్లి 09అగష్టు ప్రభాతవార్త:**

మండలంలో కదిలిన ఎర్రదండు మారు మోగిన ఎర్రసైన్యం కదిలనా ఎర్రదండయాత్ర ద్విచక్ర వాహనాలతో సిపిఐ కార్యకర్తలు ఆదివారం భారీ సంఖ్యలో పాల్గొని ఘనంగ నిర్వహించారు. రాయిపాడు నుండి అ ఆళ్లపల్లి మండల కేంద్రం వరకు ఎర్రదండు యాత్ర భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మొదటగా రాయపాడు గ్రామం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషాకు గ్రామ ప్రజలు మహిళల ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం నిత్యవసర సరుకులకు ధరలు రైతులకు ఎరువుల ధరలలో నడ్డి విరుస్తుందని రైతులకు సరైన సమయంలో సరైన సమయానికి ఎరువులు అందించకుండా భారీగా ఎరువులు ధరలు పెంచి రైతులను అయోమయంలో పడేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల ధరలను అధిక రేట్లలో పెంచి రైతులు పండించిన పంటలకు గిట్టి బాటు ధర పెంచకుండా ప్రభుత్వ నిర్ణయించడం రైతులు నష్టాల పాలవడం జరుగుతుందని ప్రభుత్వం ఎరువుల ధరలు ఎలా పెంచిందో రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా అలానే పెంచాలని ప్రజా చైతన్య యాత్రలో డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రతి హామీని నెరవేర్చాలని పింఛన్లు కళ్యాణ లక్ష్మి తులం బంగారం, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మహాలక్ష్మి పథకం పథకాలను అమలు చేయాలని మండల కేంద్రంలో గిరిజనేతరులు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పెద్ద వెంకటాపురానికి త్రీఫేస్ విద్యుత్ లైన్లు మంజూరు చేయాలని ఆళ్లపల్లి నుండి అనిచెట్టిపల్లి వరకు డబుల్ రహదారిని మంజూరు చేయాలని బట్టుపల్లి నుండి ఆళ్లపల్లి,మామకన్ను గ్రామాల వరకు రహదారి పనులకు బ్రిడ్జి మరమ్మత్తులకు అటవిశాఖ అనుమతులు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజలకు ఇసుక మట్టి లాంటి సహజ వనరులు వినియోగించుకుంటే తప్పేముందని అది బయటికి తోలితే అమ్మితే నేరం అవుతుందని అధికారులు గమనించాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ



పథకాలలో తావు లేకుండా అర్హులైన నిరుపేదలకే కేటాయించాలని డిమాండ్ చేశారు లేనియెడల గత ప్రభుత్వంలో తారతమ్యాలు జరిగితే గత పాలకులకు పట్టిన గతేపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటీ ప్రసాద్, నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య ఉప్పు శెట్టి రాహుల్ చంద్రగిరి శ్రీనివాస్ పూర్ణచందర్రావు జిల్లా మహిళా సంఘం నాయకురాలు ధనలక్ష్మి మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు జిల్లా సమితి సభ్యులు గొగ్గల కృష్ణ పెద్ద వెంకటాపురం సర్పంచ్ వజ్జ ఉమా, మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు వజపగడయ్య షేక్ రహీం తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

## కేంద్రంలో ప్రదర్శన, గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 9:**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కొమరం భీమ్ సెంటర్లో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శంభునిగూడెం, అనంతారం, సూరారం, రామచంద్రాపురం పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు. మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదివాసీ ప్రముఖులు చుంచు రామకృష్ణ, డాక్టర్ సాగబోయిన పాపారావు, బొర్ర తిరుపతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ఆదివాసీలకు కల్పించిన హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆదివాసీల భూమి, అటవీ



హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ యువత ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో రాణించాలని సూచించారు. ఆదివాసీ హక్కులు, విద్య, ఉద్యోగాలు, అటవీ సంరక్షణ, సంస్కృతి, సంప్రదాయాలు, యువత అభివృద్ధి తదితర అంశాలపై వివరించారు. ఆదివాసీ సమాజం విద్య, సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్, ఉప సర్పంచ్ కుంజ రవికుమార్, నల్లబండబోడు సర్పంచ్ గలిగ సింధు, ఉప సర్పంచ్ కల్తి ప్రసాద్, సూరారం సర్పంచ్ చింత జగన్నాథం, శంభునిగూడెం సర్పంచ్ తాటి సువర్త, ఉప సర్పంచ్ దొడ్డ చలపతి, పడమట నరసాపురం సర్పంచ్ సంగం లక్ష్మీ కుమారి, మాజీ ప్రజా ప్రతినిధులు యదళ్ళపల్లి వీరభద్రం, సిద్దబోయిన నాగమణి , బచ్చల రేణుక , విశాల వెంకటేశ్వరరావు, యదళ్లపల్లి కళాశ్రీ, సంఘం నాగరాజు, బచ్చల రేణుక, కంబాలపల్లి మహేష్, కొమరం భీం ఫౌండేషన్ మండల ఉద్యోగస్తుల కమిటీ సోడే శ్రీరాములు, యదళ్ళపల్లి వీరస్వామి, సిద్ధబోయిన వెంకటేశ్వర్లు, పూనెం హనుమంతరావు, ఆదిలక్ష్మి, బొర్రా ప్రసాద్, పద్దం సురేష్ పద్దం నరేష్, ప్రశాంత్, కాలం నరసింహారావు, బచ్చల అశోక్ కుమార్, సిద్ధిబోయిన రామ్మూర్తి, సిద్దెబోయిన పుల్లారావు, మడి రవి, ప్రసాద్, యువత, మహిళలు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 9 ప్రభాతవార్త:**



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్(ఎస్ జీ ఎఫ్ )భద్రాద్రి ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం ఇల్లెందు క్రాస్ రోడ్డు వద్ద ఈరోజే నూతనంగా ఆవిష్కరణ జరిగిన,ఆదివాసీల ఆరాధ్య దైవం,దివంగత కొమురం భీమ్ విగ్రహంనకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన ఆదివాసీలకు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఎస్ జీ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోగాని శ్రీనివాస్ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు చుంచు అంజమ్మ, కే .కళావతి, యశోద, లోతువాగు పంచాయతీ వార్డు మెంబర్ పద్దం ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే న్యాయం



**పాల్వంచ టౌన్, ఆగష్టు 9 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా, న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా తెలంగాణ ఉద్యమకారుడు, కేవీ కళాబృందం అధ్యక్షుడు కాంపెల్లి వంశీ చేపట్టిన పాదయాత్ర పాల్వంచకు చేరుకుంది. ఆగస్టు 5న తల్లాడ మండలం రెడ్డిగూడెం రామాలయం నుంచి భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామివారి ఆలయం వరకు చేపట్టిన ఈ పాదయాత్రకు పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. కాంపెల్లి వంశీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేపీ జగన్నాధపురం పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కార్పొరేటర్లు పైడిపల్లి జయ లక్ష్మి, కొత్వాల విమలా దేవి, బాలు నాయక్, దంతెబోయిన నరేష్, వేగినాటి భవిత, సీరపు సుగుణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకి రెడ్డి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు జలీల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండం వెంకన్న గౌడ్, పులి సత్యనారాయణ, ఉద్యమ కళాకారులు పాల్గొని పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

# పెనగడప అమ్మవారి బోనాల పండుగ

**రుద్రంపూర్, ఆగష్టు 9 ప్రభాతవార్త:**

పెనగడప గ్రామంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఏరియా జీఎం వెంకట రమణ దంపతులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జీఎం దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుడగం మల్లయ్య, కుమారస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెనగడప మహాలక్ష్మి అమ్మవారిని కోరిన కోరికలు తీర్చే తల్లిగా భక్తులు విశ్వసిస్తారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# ముదురుతున్న వివాదం, రగులుతున్న చిచ్చు

**నెల్లిపాక పీఏసీఎస్‌లో లావాదేవీలపై రగడ**

**అధ్యక్షుడి అనుమతితోనే లావాదేవీలు జరిగాయి**

**అధికారిక నిరూపణ అయినా నాపై నిందలు ఎందుకు**

**నెల్లిపాక సొసైటీ సస్పెన్షన్ సీఈఓ రామారావు**

**సీఈఓపై అవినీతి ఆరోపణలను ఖండించిన ఆదివాసీ సంఘాలు**

అశ్వాపురం, ప్రభాతవార్త

నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో చోటుచేసుకున్న అవినీతి ఆరోపణలు, సీఈఓపై చర్యల నేపథ్యంలో వివాదం ముదిరిపోయి చిచ్చు రగులుతుంది. ఇటీవల 22 లక్షలు సంఘానికి చెల్లించాలంటూ జిల్లా సహకార అధికారి జారీచేసిన సర్ చార్జి ఉత్తరులపై ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలతో దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ఈ సందర్భంగా సంఘంలో జరిగిన లావాదేవీలన్నీ అధ్యక్షుడి అనుమతితోనే జరిగాయని, అయినప్పటికీ తనను బాధ్యుడిగా చిత్రీకరిస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పీఏసీఎస్ సస్పెన్షన్ సీఈఓ కుంజ రామారావు ఆరోపించారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఆదివాసీ సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ ఆయనకు మద్దతుగా నిలిచాయి. ఈ క్రమంలో ఆదివారం సస్పెన్షన్ సీఈఓ కుంజా రామారావు విలేకరుల



సమావేశంలో మాట్లాడుతూ తాను అమాయక గిరిజనుడినని, తనకు నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి సీఈఓ పదవి ఇప్పిస్తానని చెప్పి తీసుకొచ్చిన అనంతరం తన జీవితం, కుటుంబ పరిస్థితులను ఇబ్బందుల్లోకి నెట్టారని ఆరోపించారు. సంఘంలో తన వద్ద ఉన్న నగదు నిల్వలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకునేందుకు ఒత్తిడి చేశారని, వ్యక్తిగత కేసులు, హైకోర్టు వ్యవహారాలు, న్యాయవాది ఫీజుల పేరుతో సంఘ నిధులను పలుమార్లు వినియోగించేవారని ఆరోపించారు. ఈ విషయాలను ప్రశ్నించిన సందర్భాల్లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి సస్పెండ్ చేయిస్తానంటూ తనను బెదిరించారని, దీంతో తాను తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని రామారావు పేర్కొన్నారు. ప్రస్తుతం తనపై వచ్చిన చర్యలకు, సర్ ఛార్జ్ ఆర్డర్ కు సంఘ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డే ప్రధాన కారణమని ఆరోపించారు. ఉద్యోగులపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపఅధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి తన



మాట వినని సిబ్బందిపై ఆరోపణలు చేయడం, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం, సస్పెన్షన్‌కు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని సీఈఓ ఆరోపించారు. గతంలో కూడా తన పదవీకాలంలో పలువురు ఉద్యోగులపై ఇలాంటి చర్యలు తీసుకున్నారని, తప్పుడు నివేదికలు, ఫిర్యాదుల ద్వారా ఉద్యోగులను ఉన్నతాధికారుల దృష్టిలో తప్పుగా చిత్రీకరించి మానసికంగా, రాజకీయంగా ఒత్తిడికి గురిచేశారని పేర్కొన్నారు. చిన్నస్థాయి ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడం అలవాటుగా మారిందని రామారావు విమర్శించారు. అధ్యక్షుడు పదవిలోకి వచ్చిన నాటి నుంచి సంఘంలో ఉద్యోగులు ప్రశాంతంగా పనిచేసే పరిస్థితి లేదని ఆరోపించారు. ఈ పరిస్థితి తనకు మాత్రమే కాకుండా సంఘంలో పనిచేస్తున్న పలువురు సిబ్బందికి కూడా ఉందని అన్నారు. తనపై, తన కుటుంబంపై జరుగుతున్న ఒత్తిడి తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సేవలకు బదులు రాజకీయ జోక్యమా? పీఏసీఎస్ అధ్యక్షుడు పదవిలోకి వచ్చినప్పటి నుంచి సంఘ కార్యకలాపాల్లో రాజకీయ జోక్యం పెరిగిందని సీఈఓ ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయాలని సిబ్బందిపై ఒత్తిడి తెచ్చేవారని, కార్యాలయ సమయంలో దురుసుగా వ్యవహరిస్తూ సిబ్బందిని విధులు నిర్వహించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో రైతులకు అందాల్సిన సేవలు కూడా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. పీఏసీఎస్‌ను అధ్యక్షుడు తన సొంత కార్యాలయంగా మార్చుకుని సీఈఓ, సిబ్బందిపై ఒత్తిడి, వేధింపులకు పాల్పడుతు న్నారని ఆయన ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధమై న పనులు చేయాలని ఒత్తిడి చేయడం వల్ల సిబ్బంది తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, ఫలితంగా రైతుల పనులు సైతం నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. జిల్లా అధికారులు జోక్యం చేసుకోవాలి సంఘంలో నెలకొన్న వివాదంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని వాస్తవాలను సమగ్రంగా విచారిం చాలని సీఈఓ రామారావు కోరారు.

సిబ్బందికి రక్షణ కల్పిం చడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా పీఏసీఎస్ కార్యకలాపాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, సీఈఓ రామారావుపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఆదివాసీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిం చారు. వాస్తవాలను పూర్తిగా పరిశీలించకుండా ఒక ఉద్యోగిని బాధ్యుడిగా చేయడం సరికాదని, సంఘంలో జరిగిన లావాదేవీలు, నిర్ణయాలు, ఆర్థిక వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు నిగ్గు తేల్చాలని వారు డిమాండ్ చేశారు. సంఘంలో నెలకొన్న వివాదానికి శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘాల నాయకులు కోరారు.

# అత్తను చంపిన అల్లుడు, సహకరించిన ప్రియురాలు అరెస్ట్

**అక్రమ సంబంధానికి అడ్డొస్తుందని అత్తను చంపిన అల్లుడు**

**పత్రికలకు వెల్లడించినఏసీ పి సారంగపాణి**

సత్తుపల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త

భార్య ఇద్దరు పిల్లలు ఉండగా పరాయి మహిళతో అక్రమసంబంధంకొనసాగిస్తున్న విషయం అత్తకు తెలియడంతో అల్లుడ్ని మందలించటంతో ప్రియురాలు సహాయంతో అల్లుడు అత్తను హత మార్చటానికి పథకం వేసుకొని అతి దారుణంగా చంపి శరీర అవయవాలు కనిపించకుండా శవాన్ని బూడిద చేసిన మానవ మృగం అల్లుడు, సహకరించిన మహిళను పోలీసులు అరెస్టు చేసి కటకటాలకు పంపించారు. వైరా ఏసిపి, కల్లూరు ఇంచార్జ సాదుల సారంగపాణి హత్యకు సంబంధించిన వివరాలను ఆదివారం పత్రికలకు విడుదల చేశారు. సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామానికి చెందిన వెదుళ్ళ తిరుపతిరావుకు ఇద్దరు భార్యలు ఉండగా, ఒక భార్యను వదిలేసి రెండో భార్య అయిన మంగమ్మను చేసుకొని వీరికి ఇద్దరు పిల్లలతో గ్రామంలో ఎలక్ట్రిషన్



పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో గ్రామంలోని భర్త చనిపోయిన మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని ఉంటున్న విషయం అత్త గుండాల వెంకట నరసమ్మకు తెలియడంతో తన కూతురు మంగమ్మ తో కలిసి ఆ మహిళను, అల్లుడ్ని మందలించటం జరిగింది. ఈ క్రమంలో అల్లుడు తిరుపతిరావు అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళ పగట్ల సునీత కలిసి అత్తనుహత్య చేసి అడ్డు తప్పించుకోవాలని పథకం రచించారు. రెండవ తేదీ రాత్రి 12 గంటలకు ప్రాంతంలో అత్త వెంకట నరసమ్మ ఇంటి వద్ద ఒంటరిగా టీవీ చూస్తుండగా అల్లుడు, ప్రియురాలు ఇద్దరూ కలిసి చీర కొంగు మెడకి బిగించి హత్య చేశారు. అనంతరం శవాన్ని తన మోటార్ సైకిల్ పై మధ్యలో పెట్టి సునీత పట్టుకోగా నారాయణపురం క్రాస్రోడ్డుఆంజనేయ స్వామి గుడి సమీపంలో రోడ్డుపక్క ఎండిపోయి న కొబ్బరి, మట్టలు ,ఆకులు మధ్య పడేసి శవాన్ని రెండో కంటికి తెలియకుండా ఉంటుందని ఆలోచనతో కాల్చారు. రెండు మూడు రోజులు తల్లి కనిపించకపోవడంతో కూతురు మంగమ్మ సత్తుపల్లి పోలీసులకు ఫిర్యా దు చేయడం జరిగింది. భర్త తిరుపతిరావుపై అనుమానంతో పోలీసులకు తెలియజేయడంతో ఏసిపి సాదుల సారంగపాణి పరివేక్షణలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో ఎస్ఐలు వీరప్రసాద్, ప్రదీప్, క్లూస్ టీమ్లు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టగా ఆదివారం ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో సమాచారం మేరకు నారాయణ పురం, గురుభట్ల గూడెం గ్రామ సమీపంలో తిరుపతిరావు పోలీసులకు పట్టు బడ్డాడు. అనంతరం పోలీసులు విచారణలో తిరుపతిరావు తాను, పగట్ల సునీత కలిసి అత్తను, హత్య చేసినట్లు పైన తెలిపిన ప్రదే శంలో శవాన్ని దహనం చేశామని ఒప్పుకోవటం తోపై వారి ఇద్దరిపై కేసు నమోదు చేసి, ముద్దాయి నుంచి మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోన్లు, రెండు ఖాళీ పెట్రోల్ బాటిల్లు, మృతురాలి సెల్ఫోను స్వాధీనం చేసుకొని, ఆదివారం ఇద్దరిని కోర్టుకు రిమాండ్ చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏసిపి సాదులు సారంగపాణి వివరించారు.

# పెద్దమ్మగుడిలో నందీశ్వరస్వామికి అభిషేకం,11న రుద్రహోమం

పాల్వంచ, ఆగస్టు 9, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాధపురం గ్రామం లోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఆగస్టు 10,11 తేదీల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ.విజయ్ కుమార్ తెలిపారు. ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో మాఘమాస



త్రయోదశి సందర్భంగా ఆగస్టు 10 (సోమవారం) సాయంత్రం 5.30 గంటలకు ప్రదోషకాలంలో శ్రీ నందీశ్వరస్వామికి పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, నీరాజనం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పూజల్లో పాల్గొనే భక్తులకు శివానుగ్రహం లభించి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. అలాగే మాస శివరాత్రిని పురస్కరించుకుని ఆగస్టు 11 (మంగళవారం) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆలయ యాగశాలలో శాస్త్రోక్తంగా రుద్రహోమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హోమంలో పాల్గొనదలచిన భక్తులు రూ.1,516 చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకోవచ్చని, పాల్గొనే దంపతులకు శేషవస్త్ర ప్రసాదం అందజేయ నున్నట్లు తెలిపారు. ప్రత్యక్షంగా హాజరు కాలేని భక్తుల పేరుతో కూడా సంకల్పం చేసి హోమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 6303408458 నంబర్‌ను సంప్రదించాలని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# ఆదివాసీ సంస్కృతే.. ప్రకృతి జీవనానికి ప్రతిరూపం

**అడవి.. ఆచారం.. ఆత్మీయతే వారి జీవన విధానం**

**స్వార్థం లేని సేవా గుణం.. సమష్టి జీవనమే బలం**

**పేన్ దేవతలపై అచంచల విశ్వాసం.. తరతరాలుగా ఆచారాల పరిరక్షణ**

**ఆదివాసీ కుటుంబాల ఉనికికి, ఆరోగ్యానికి, వ్యవసాయానికి పేన్ పండుగే భరోసా**

భద్రాచలం, ఆగస్టు 9 (ప్రభాతవార్త)



అడవులు, గుట్టలు, చెట్లు, ప్రకృతితో మమేకమై జీవిస్తూ.. తరతరాలుగా తమ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాపాడుకుంటున్న ఆదివాసీల జీవన విధానం సమాజానికి ఆదర్శమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన కోయ భాషలో చేసిన ప్రసంగం ఆదివాసీ జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పింది. ప్రకృతితో మమేకమైన జీవనం.. అడవి, మేడు, చెట్లు, వాగులు, ఒర్రెలతో కలిసి మెలిసి జీవించే వారు ఆదివాసీలని పీవో పేర్కొన్నారు. కల్మషం లేని మనసు, స్వార్థం లేని సేవా గుణం, కష్టకాలంలో పక్కవారికి అండగా నిలిచే మానవత్వం వారి ప్రత్యేకతలన్నారు. పచ్చని ప్రకృతి ఒడిలో అడవితల్లిని ఆత్మబంధువుగా భావిస్తూ జీవించడం వారి జీవన విధానంలో అంతర్భాగమని వివరించారు. సమష్టి జీవనమే ఆదివాసీల బలం.. అందరూ కలిసి జీవించడమే ఆదివాసీ సమాజానికి ఊపిరి అని రాహుల్ అన్నారు. సమానత్వం, సమైక్యత, సంఘజీవనానికి ఆదివాసీలు ప్రతీకలని పేర్కొన్నారు. పేన్ పండుగకు ప్రత్యేక స్థానం.. ఆదివాసీల పవిత్ర ఆరాధ్య దైవమైన పేన్ (ఇలవేల్పు)కు వారి జీవనంలో ప్రత్యేక స్థానం ఉందని పీవో తెలిపారు. తరతరాల చరిత్ర, సంస్కృతి, సంపదకు పేన్ ఆరాధన ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఆదివాసీలకు పేన్ అభయమిచ్చే రక్షకుడిగా, దిశానిర్దేశం చేసే మార్గదర్శిగా, సామాజిక చైతన్యానికి రథసారథిగా భావిస్తారని వివరించారు. ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ అందరి బాధ్యత.. ఆదివాసీల ఆత్మస్వచ్ఛత, శ్రద్ధ, నిష్ఠ, మహోన్నత సంస్కృతికి వారి ఆచార వ్యవహారాలే నిదర్శనమని రాహుల్ అన్నారు. ప్రకృతిని కాపాడుతూ, పూర్వీకుల నుంచి సంక్రమించిన సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## పాము కాటుతో వ్యవసాయ కూలీ మృతి

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** పాము కాటుకు గురై వ్యవసాయ కూలీ మృతి చెందిన సంఘటన లక్ష్మీదేవిపల్లి మండలం హర్యాతండా గ్రామపంచాయతీ పరిధిలోని హరియా తండాలో ఆదివారం వెలుగుచూసింది. గ్రామానికి చెందిన భూక్యా బాలు (60), తండ్రి హరిసింగ్, వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఆగస్టు 8వ తేదీ రాత్రి బాలు ఇంట్లో నిద్రకు ఉపక్రమించాడు. ఆగస్టు 9వ తేదీ తెల్లవారు జామున నిద్రలోనే మృతి చెంది ఉండటాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు. మృతుడి కుడికాలి బొటనవేలిపై కాటు ముద్రలు కని పించడంతో పాము కాటుతో మృతి చెంది ఉండవచ్చని అనుమానించారు. వెంటనే ఈ విషయాన్ని లక్ష్మీదేవిపల్లి పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా వివరాలను నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం మృతికి గల కారణం స్పష్టమయ్యే అవకాశం ఉంది. బాలు మృతితో హరియా తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.



## విప్లవ వీరుడు కొమరం భీమ్ ఆశయాలను ముందుకు తీసికెళ్దాం

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, ఆగష్టు 9 ప్రభాతవార్త:** ఆదివాసీల హక్కుల రక్షణకు, గిరిజన ప్రాంతాల సమగ్ర వికాసానికి నిరంతరం శ్రమిస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద గల పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "జల్, జంగల్, జమీన్" నినాదంతో అడవి బిడ్డల ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన అమరుడు కొమరం భీమ్ పోరాట పటిమ ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, ఏజెన్సీ ప్రజలు ఎదుర్కొంటున్న సుదీర్ఘ భూ సమస్యలు, పోడు భూముల వివాదాల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకుంటూనే, వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అమరుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## గిరిజన హక్కుల పరిరక్షణకు ఉద్యమం

పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 9 ప్రభాతవార్త:** ఎల్హెచ్పిఎస్ నంగారాభేరి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభ నిర్వహించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్ నాయక్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, తండా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గోర్‌బోలిని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఎస్టీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన 14 శాతానికి పెంచాలని, తెలంగాణలోని 10 శాతం ఎస్టీ రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు. పోడు, లావాణి, సీలింగ్ భూములకు పూర్తి హక్కులతో పట్టాలు ఇవ్వాలని, 5వ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్టీ లకు 100 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



# కోయగూడెం, జేవీఆర్ ఓసీలను సింగరేణికి కేటాయించాలి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఏబీకేఎంఎస్-బీఎంఎస్ విజ్ఞప్తి



**కొత్తగూడెం, ఆగష్టు 9 ప్రభాతవార్త:** ఏళ్ల తరబడి నిలిచిపోయిన కోయగూడెం ఓసీIII, జేవీఆర్ ఓసీIII బొగ్గు బ్లాకులను సింగరేణి కాలరీస్ కంపెనీకి కేటాయించి, వెంటనే బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్-బీఎంఎస్) నాయకులు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని కోరారు. మణుగూరు పీకే ఓసీ॥ డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కేలా మంత్రి చొరవ చూపినందుకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఏబీకేఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యుడు పి. మాధవ నాయక్ మాట్లాడుతూ.. కోయగూడెం ఓసీIII, జేవీఆర్ ఓసీIII బ్లాకుల్లో ఇప్పటివరకు ఉత్పత్తి ప్రారంభం కాకపోవడానికి భూసేకరణ, చట్టపరమైన వివాదాలు, అనుమతుల జాప్యం తదితర సమస్యలు కారణమన్నారు. బ్లాకులను సింగరేణికి కేటాయిస్తే ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలు, యంత్రాలు, రవాణా వ్యవస్థలను వినియోగించుకుని త్వరగా ఉత్పత్తి ప్రారంభించవచ్చన్నారు. ఇల్లందు ప్రాంతంలో కొత్త గనులు లేక కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీ చేస్తున్నారని, దీంతో స్థానిక ఉపాధి అవకాశాలు, ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటున్నాయని తెలిపారు. బ్లాకుల కేటాయింపుతో కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రస్తుత కేటాయింపులను సమీక్షించి, చట్టపరంగా సాధ్యమైన విధానంలో డీఅలోకేషన్, పునఃకేటాయింపు లేదా పునవేలం ద్వారా సింగరేణికి అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎంకేఎస్ అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమార్‌స్వామి, వర్కింగ్ కమిటీ సభ్యుడు పులి రాజారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య,పాల్గొన్నారు.

# తనయుడు సంకల్పం..తండ్రి సాకారంతో...

మండలంలో సంకల్ప ఆధ్వర్యంలో మెగా రక్త శిబిరం.

విశేష స్పందనతో యువత రక్తదానం..

తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుకుందాం :.తేజ





**చంద్రుగొండ ప్రభాతవార్త** చంద్రుగొండ మండలంలో ఆదివారం ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి తన తనయుడు సంకల్పాన్ని తండ్రి సహకారంతో సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పాఠశాల నందు మెగా రక్త శిబిరాన్ని ఏర్పాటు చేసినా.. తండ్రి, తనయుడు ల పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం ..చంద్రగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన గుర్రం సురేష్ బాబు తనయుడు గుర్రం తేజ (కన్న)... అనే యువకుడు తను పుట్టిన సమయంలో రక్తం కావలసి తన తండ్రి పడిన తపన కుమారుడికి అప్పుడప్పుడు గుర్తు చేస్తూ ఉండేవాడు తన తండ్రిలా మరెవ్వరు రక్తం కోసం తపన పడకుండా అవసరం ఉన్న వాళ్లకు మరి ముఖ్యముగా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన తండ్రితో పాటు తేజ కూడా రక్తదానం పలుమార్లు చేసేవారు. దీనికి తోడు ఇదే మండలం రేపల్లె వాడ గ్రామపంచాయతీ శ్రీరామ్ పురం గ్రామానికి చెందిన కనమాల నరేష్ దీవెన దంపతులు తేజ కు సమీప బంధువు...... కాగా నరేష్ దీవెన కుమారుడు విశాల్ పుట్టిన అప్పటినుండి తల సేమియా వ్యాధితో బాధపడుతూ మూడు సంవత్సరాల వరకు మూడు నుండి నాలుగు లక్షల వరకు ఖర్చు చేసి విశాల్ కు రక్తం ఎక్కించేవారు. రాను రాను కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేస్తుండగా ... ఖమ్మం లో కంపల్ల స్వచ్ఛంద సేవా సంస్థలో ఇలాంటి వారికి ఉచితంగా రక్తం ఎక్కిస్తూ పసి పిల్లల ప్రాణాలు కాపాడుతున్న సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థకు విశాల్ తల్లిదండ్రులు చేరుకున్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా కుమారుడు విశాల్ కు రక్తం ఎక్కిస్తూ ప్రస్తుతం 9 సంవత్సరాల వరకు ప్రాణాలు కాపాడుకుంటూ వచ్చారు. ఎందరో చిన్నారులు ప్రాణాలను కాపాడుతున్న సంకల్ప స్వచ్ఛంద సంస్థకు తన వంతుగా మండలంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మండలంలోని యువతను చైతన్య చేపట్టాలని తేజను దీవెన సంప్రదించి అదే సేవ భావంతో ఉన్న తేజ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా తన తండ్రి సాకారం తీసుకుంటూ తేజ మండలంలోని గత వారం రోజుల నుండి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసే అందుకు సంబంధిత అధికారుల ను సంప్రదించి అనుమతులు తీసుకొని వాట్సాప్ మరియు సోషల్ మీడియా వేదిక గా ఆదివారం మెగా రక్త శిబిరాన్ని విజయవంతం చేయాలని మండల ప్రజలకు స్నేహితులకు సమాచారాన్ని చేరవేయడంతో ఆదివారం ఉదయం పెద్ద ఎత్తున రక్త శిబిరం కేంద్రానికి యువత చేరుకొని పెద్ద ఎత్తున రక్తదానం చేసినారు.సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను సద్వినియోగం చేసుకుంకొండి కనుమల దీవె న.....మండలంలోని తల సేమియా వ్యాధితో బాధపడుతు న్నవారు ఖమ్మంలోనే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను సద్వినిగం చేసుకోవాలని దీవెన కోరినారు లక్షల రూపాయలు ఖర్చు చేసి అందవలసిన వైద్యం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉచితంగా పొందచ్చని తెలిపారు. నా కొడుకు విశాల్ కు మూడు సంవత్సరాలు ప్రైవేట్ వైద్యుల వద్ద వైద్య సేవలు అందించి లక్షల రూపాయలు ఖర్చు చేశామన్నారు. అలాంటిది ఆరు సంవత్సరాల నుండి ఈ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఇప్పటివరకు ఉచితంగా నా కొడుకు రక్తం ఎక్కిస్తూ వైద్య సేవలు పొందామన్నారు.

**తేజ...ప్రభాత వార్తతో మాట్లాడుతూ...**రక్తదానం చేయడం వలన ఎందరో చిన్నారులకు తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం ఉపయోగ పడుతుంది రక్తం.... సరైన సమయంలో దొరకక పోవడంతో కొందరు చిన్నారులు విగత జీవులుగా మారి ఈ లోకాన్ని విడిచి వెళుతున్నారు..... అంటూ భావోద్వేయానికి లోనయ్యాడు. నేను పుట్టిన..... సమయంలో రక్తం ఎక్కించాలని డాక్టర్లు చెప్పగా ఆ సమయంలో నా తండ్రి పడ్డ తపన నన్ను కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమించి తనకు రక్తం ఎక్కించి బతికించుకున్నట్లు నాకు గుర్తు చేస్తూ ఉండేవాడు అవకాశం ఉన్నంతవరకు ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయాలి అని తన తండ్రి చెప్పేవాడు అని తెలిపారు. మా బంధువు లు అయినా నరేష్ దీవెన.. ద్వారా ఈ అవకాశం కల్పించింది . తండ్రి ఆశయాన్ని తనయుడు తీర్చడంలో ఉన్న సంతోషాన్ని దాన్ని అనుభవించిన వాళ్లకే తెలుస్తుందని తెలుపుతున్న తేజను మండలంలో మరికొందరు ఆదర్శంగా తీసుకొని ఇలాంటి ఎన్నో రక్త శిబిర కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుకుందాం...

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

కొమరం భీం విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం, ఆగష్టు 9 ప్రభాతవార్త:** ఆదివాసీ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని కొమరం భీం సర్కిల్ వద్ద ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై పునర్నిర్మించిన కొమరం భీం విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించి నివాళులర్పించారు. అనంతరం కొమరం బుచ్చయ్య, కుంజ సమ్మయ్యలు ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ స్టీరింగ్ కమిటీ నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణకు నిరంతరం పోరాడతామని తెలిపారు. కొమరం భీం స్ఫూర్తితో జల్, జంగల్, జమీన్ హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గిరిజన, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.